# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
30 ఏప్రిల్ 2026


# ఆదుకుంటామని చెప్పి నమ్మకద్రోహం చేశారు

## కె ఎల్ ఆర్ కాలేజీ నిర్వాహకులపై విద్యార్థి తల్లిదండ్రులు మండిపాటు

**మణుగూరు ఏప్రిల్ 29 (నినాదం):**

ఆపదలో ఉన్నప్పుడు అన్ని ఆదుకుంటామని చెప్పి, అవసరం తీరాక నమ్మకద్రోహం చేసిన కెఎల్ఆర్ కాలేజీ యాజమాన్యంపై విద్యార్థి తల్లిదండ్రులు విమల, రవీందర్లుతీవ్రంగా మండిపడ్డారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో డిప్లమో విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ... గత ఏడాది మణుగూరు నుంచి పాల్వంచ లో ఉన్న కేఎల్ఆర్ విద్యాసంస్థ స్కూల్ బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో డిప్లమా కోర్సులో థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని పేరు బోయిన స్వర్ణ అంబిక బస్సు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలయింది. ఆమెతోపాటు అనేక మంది విద్యార్థులు తీవ్ర గాయాలు పాలైన సంఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. విషయం తెలుసుకున్న కేఎల్ఆర్ యాజమాన్యం సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను అతి వినయంగా అక్కున చేర్చుకున్నారని వారు పేర్కొన్నారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలిగించము ఈ సంఘటనకు బాధ్యతను తామే వహిస్తున్నామని నమ్మబలికినట్లు వారి పేర్కొన్నారు. విద్యార్థులు గాయపడిన వారికి వైద్య ఖర్చులు



కాలేజీలో ఉచిత విద్య అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నమ్మబలకడంతో తల్లిదండ్రులుగా మేము వారి మాటలను నమ్మడం జరిగిందని వారు పేర్కొన్నారు. కాలేజీ మీద కేసులు పెట్టవద్దని బాధితుల దగ్గర నిర్వాహకులు వేడుకున్నారు. వారు ఆవేదనను చూసి విద్యార్థులు తల్లిదండ్రులు చలించిపోయి కరిగిపోయినట్లు వారి పేర్కొన్నారు. ఏడాది తిరక్కు ముందే కాలేజీ యాజమాన్యం మాట మార్చిందిని వారు పేర్కొన్నారు. దీంతో వారు ఆవేదనను మేము అర్థం చేసుకొని తీవ్రంగా గాయపడ్డ నా బిడ్డ జీవితం విద్యావంతురాలుగా తీర్చి దిద్దుతారని నమ్మడం జరిగిందని పేర్కొన్నారు. ఏడాది తిరక్కు ముందే డిప్లమా థర్డ్ ఇయర్ ఆన్లైన్ క్లాసులు చదివి పరీక్షకు సిద్ధంగా ఉన్న కాలేజీ యాజమాన్యం అవకాశం కల్పించకుండా నా బిడ్డ జీవితాన్ని సర్వనాశనం చేసినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. నా కూతురికి ఐదుసార్లు సర్జరీ చేశారు సొంత ఖర్చులతో వైద్యం చేపించుకున్నాం. శారీరిక అంగవైకల్యం కూడా ఏర్పడింది ఇంత జరిగిన వారి మనసు కరగకుండా ఫైనల్ ఎగ్జామ్ కి రాయకుండా కాలేజీ యాజమాన్యం అడ్డుపడినట్లు వారు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత విద్య వైద్యం అన్ని బాధ్యతలు మావే అని చెప్పి నమ్మించి ఇప్పుడు నట్టేట ముంచినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ యాజమాన్యం వారు చేసిన నమ్మకద్రోహాన్ని మోసంగా పరిగణిస్తూ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులైన విమల, రవీందర్లు డిమాండ్ చేశారు. కాలేజీ యాజమాన్యంపై త్వరలో పోలీస్ కేసు లు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా తీవ్ర స్థాయిలో ఆందోళన చేస్తామని వారు కాలేజీ యాజమాన్యానికి హెచ్చరికలు జారీ చేశారు.

# గౌడ కులస్తులకు అండగా ఉంటా

## ఎమ్మెల్సీ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం)**

గౌడ కులంలో జన్మించినందుకు నాకు చాలా గర్వ కారణంగా ఉందని గౌడ కులస్తుల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల పట్టణ గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పట్టణ గౌడ సంఘం, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నెంబర్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో నిజాయితీతో గౌడవృత్తికి సమాజంలో అన్ని కులాల కంటే మంచి పేరు తీసుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గౌడ కులస్తులకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తిన తాము సహించబోనని వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైన ప్రభుత్వ పరంగా పరిష్కారం అయ్యే విధంగా ప్రత్యేక చొరవ చూపుతానని ఆయన భరోసానిచ్చారు. గౌడ కులంలో నికార్సైన అర్హులైన గౌడ కులస్తులను గుర్తించి వారిలో ప్రతి ఒక్కరికి గౌడ కులస్తులలో సభ్యత్వం ఇవ్వాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా గౌడ కులవృత్తికి చేసింది శూన్యమని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోని గౌడ కులస్తులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక గౌడ కులస్తులు తమకు చెందిన స్థలాల్లో ఈత వనాలు పెంచుకుంటూ మన సొసైటీ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ వాటిని పెంచాలని అన్నారు. మరి ముఖ్యంగా గౌడ కులస్తులందరూ ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, శేఖర్ గౌడ్, ఖిల్లా గంగాధర్ గౌడ్, దయాకర్ గౌడ్, నర్సాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు

## మండలంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి ఏప్రిల్ 29 (నినాదం)**

ఆమనగల్ మండల నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణ అవకాశం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మరియు తెలంగాణ రాష్ట్ర సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన రాష్ట్ర ఫేమ్ ఫ్యాకల్టీ టీం విశ్వ అకాడమీ వారి సహకారంతో ఎస్సై కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు నేడు ఏప్రిల్ 30 నుండి ప్రారంభం కానున్నాయి వీరి కోచింగ్ ప్రత్యేకతలు రాష్ట్రస్థాయి అత్యుత్తమ అధ్యాపక బృందం ప్రతిరోజు 9 గంటల పాటు శిక్షణ రోజువారీ టెస్టులు & వారంతర గ్రాండ్ టెస్టులు నూతన సిలబస్ కు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు నాన్ గణితం విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆమనగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కోచింగ్ సెంటర్ ను నిర్వహించనున్నారు కావున ఆమనగల్ మండల యువతీ యువకులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగం పొందాలనే పట్టుదలతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోగలారని తెలియజేశారు ఇంకా! మీకేమైనా సందేహాలు ఉంటే 9440 231537, 9666336052 నెంబర్స్ ని సంప్రదించగలరుని కోరారు.



# విజయవంతంగా ముగిసిన ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల ట్రైనింగ్

## తహసిల్దార్ ఆర్ రాంబాబు

**మధిర, ఏప్రిల్ 29 (నినాదం):**

ఎన్యుమరేటర్ మరియు సూపర్వైజర్ల ట్రైనింగ్ ముగింపు కార్యక్రమములో పాల్గొని ఎన్యుమరేటర్ మరియు సూపర్వైజర్లకు జనాభా లెక్కలకు సంబంధించిన కేట్లను అందజేసిన మధిర తహసిల్దార్. మధిర రూరల్ విభాగంలో భాగంగా గత ఆరు రోజుల నుంచి రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి విడత శిక్షణా తరగతులు ఏప్రిల్ 24,25,26, తేదీలో నిర్వహించగా, రెండవ విద్య శిక్షణా తరగతులు ఏప్రిల్ 27 న ప్రారంభమై ఏప్రిల్ 29 తో ముగి సాయి. 29వ తారీకు తో మధిర రూరల్ ప్రాంతానికి సంబంధించిన ఎన్యూమేరేటర్ లకు మరియు సూపర్వైజర్లకు ట్రైనింగ్ పూర్తయిందని ఇందులో సుమారు 74 మంది శిక్షకులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు మాస్టర్ ట్రైనర్లుగా బి. జ్ఞానేశ్వర్ ఆచారి మరియు మహమ్మద్ జమీర్ వ్యవహరించారు. శిక్షణా తరగతులకు కోఆర్డినేటర్ గా ఏ ఎస్ ఓ సాయి వ్యవహరించారు.

# బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి


**కల్వకుర్తి ఏప్రిల్ 29 (నినాదం)**



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది . విషయం తెలుసుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి సురేష్ గౌడ్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మీ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ , నియోజకవర్గంలోని కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, శ్రీను, రమేష్, రామకృష్ణ, నరేష్, తదీతరులు పాల్గొన్నారు.

# విధులకు వెళ్లిన యువకుడు అదృశ్యం

**జవహర్ నగర్, ఏప్రిల్ 29 (నినాదం):**



ఇంటి నుండి విధులకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్ సిపిఐ కాలనీలో యాప్రాల్ ఆనంద్ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఆనంద్ చిన్న కుమారుడు యాప్రాల్ తరుణ్ (31)ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 26న విధులకు వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం పనిచేస్తున్న ఆఫీసులో వాకబు చేసినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి ఆనంద్ జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా అన్నదానం

## కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్

**మధిర, ఏప్రిల్ 29 (నినాదం):**

మధిర బంజారా కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని దేవాలయ పాలకమండలి చైర్మన్ మల్లాది వాసు, ప్రధాన కార్యదర్శి రేగళ్ల సునీత బ్రహ్మరెడ్డి పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు వారు తెలియజేశారు. ఏప్రిల్ 25 నుండి 29 వరకు ఐదు రోజులపాటు జరిగిన స్వామి వారి బ్రహ్మోత్సవం వేడుకలలో భక్తులు వేలాదిగా



పాల్గొనడం ఆనందంగా ఉందని ఆ స్వామివారి కృపతో భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో దేవాలయం మాజీ అధ్యక్షులు



కళ్యాణ పుల్లారావు, జి. ముత్తయ్య, గంగవరపు వీరారెడ్డి, గుర్రం ప్రమీల రామారావు, 8 వ వార్డు కౌన్సిలర్ అన్నం కోటేశ్వరరావు,10 వ వార్డు కౌన్సిలర్ బోడపూడి రేవతి, 9 వ వార్డ్ కౌన్సిలర్ ఎర్రమదాసు చారులత17 వ వార్డు కౌన్సిలర్ ములకలపల్లి వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అద్దంకి రవికుమార్, దేవాలయ కమిటీ సభ్యులు కొంగర మురళి, చీదిరాల సత్యనారాయణ, చెడే రామకోటేశ్వరరావు, కొనకంచి అప్పారావు, దొండపాటి వెంకటనారాయణ, గార్లపాటి సత్యనారాయణ, ఆవుల శ్రీనివాసరావు, కోనేటి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఐలూరి వెంకట్రామిరెడ్డి, ధీరావత్ మాధవి, గడ్డం జ్యోతి, కాజా శ్రీదేవి, దేవాలయ గౌరవ సలహాదారులు కుటుంబాక కృష్ణ ప్రసాద్, కటకం నరసింహారావు, తదితరులు హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమానికి మధిర పట్టణ ,పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

# దివ్యాంగులు సమాన హక్కులతో ముందుకు రావాలి

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం) :**

దివ్యాంగులు సమాజంలో వెనుకబడిన వర్గంగా కాకుండా సమాన హక్కులతో ముందుకు రావాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాణ దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సహకార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆవరణలో విద్యార్థులు, దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు, ఆటో, వీల్చైర్స్ తో పాటు పలు సహాయక ఉపకరణాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు వారి ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ధన్ పాల్ సత్యనారాయణ, రాకేష్ రెడ్డి, కూడ చైర్మన్ కేశ వేణు, నగర మేయర్ ఉమారాణి, రాజీవ్ మెమోరియల్ యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ అధ్యక్షులు ఎల్లంకి అభిలాష్ (అభి నాని), కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అధికారులకు బదిలీలు సహజమే..


## ప్రజలకు సేవ చేస్తే ఎక్కడైనా ఆదరణ లభిస్తుంది: కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ వెల్లడి

**ఆర్మూర్, ఏప్రిల్ 29 (నినాదం)**

అధికారులకు బదిలీలు సహజమేనని, ఎక్కడ ప్రజలకు అనుకూలంగా సేవలు చేస్తే ఆదరణ లభిస్తుందని కమ్మర్పల్లి మండల ఎస్సై, జి. అనిల్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన ఏఎస్ఐ,నరేందర్, హెడ్ కానిస్టేబుళ్లు ఈ. వెంకటేశ్వర్లు, ఎం.డి. అప్సర్, కానిస్టేబుల్ వసుధ,చైతన్య, సాజన్ కుమార్,నవీన్ చంద్ర నంద కిషోర్ లు కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించి ఇతర ప్రాంతాల పోలీస్స్టేషన్ల కు బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులకు ఎస్సై, అనిల్, పోలీస్ సిబ్బంది సన్మాన సభను బుధవారం రోజున ఏర్పాటు చేశారు. బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా



ఎస్సై, అనిల్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో బదిలీపై వెళ్తున్న అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి ప్రజల ఆధార అభిమానాలు చూరగున్నారని వారన్నారు. బదిలీపైఎక్కడ వెళ్లిన క్రమశిక్షణతో, విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తే ఎక్కడైనా అభిమానం పొందుతారని ఎస్సై, అనిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



G. Sahasra V. Srinidhi P. Harshavardhan B. Geethika S. Jaisri

# పది ఫలితాల్లో వెక్టార్ విద్యార్థుల హవా

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం) :**

పదవ తరగతి ఫలితాల్లో వెక్టార్ హై స్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. బుధవారం ప్రకటించిన 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు జిల్లా స్థాయిలో అగ్రశ్రేణి మార్కులు సాధించారని వెక్టార్ విద్యా సంస్థల చైర్మన్ మధుసూదన్ జోషి తెలిపారు. జి.సహస్ర 579/600 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచింది. వి.శ్రీనిధి 575/600 మార్కులు సాధించగా 569/600మార్కుల తో పి.హర్షవర్ధన్ ప్రతిభ చాటాడు. 567/600 మార్కుల తో బి. గీతిక,564/600మార్కుల తో జయశ్రీ అద్భుత ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యా సంస్థల డైరెక్టర్లు, సంగ సంతోష్, కొండవీటి కార్తీక్, మంఖాల్ భూపతి రెడ్డి, కో ఆర్డినేటర్ ఎమ్.నరేందర్ అభినందించారు.

# గిరిజన విద్యా సంస్థల ప్రభంజనం

## పదో తరగతి ఫలితాల్లో భద్రాద్రి, ఖమ్మం విద్యార్థుల ఘనవిజయం

### భద్రాద్రి జిల్లాలో 90.88%, ఖమ్మం జిల్లాలో 94.93% ఉత్తీర్ణత

### 27 విద్యా సంస్థల్లో నూటికి నూరు శాతం ఫలితాలు

### విద్యార్థులకు ఐటీడీఏ పీఓ బి. రాహుల్ అభినందనలు

**కొత్తగూడెం, ఏప్రిల్ 29(నినాదం)**

పదవ తరగతి ఫలితాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 2,226 మంది గిరిజన విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 2,023 మంది ఉత్తీర్ణత సాధించి 90.88 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. ఇందులో బాలికలు 91.98 శాతం ఉత్తీర్ణతతో బాలుర (89.64%) కంటే ముందంజలో నిలవడం గమనార్హం. ముఖ్యంగా జిల్లాలోని 22 ఆశ్రమ పాఠశాలలు, 5 వసతి గృహాలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి గిరిజన విద్యార్థుల సత్తాను చాటాయి.

**విద్యా సంస్థల స్థాయిని పెంచిన ఫలితాలు..**

జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో 2,025 మంది విద్యార్థులు హాజరుకాగా, 1,849 మంది విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. ఇక్కడ బాలికలు 93.05 శాతంతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.



వసతి గృహాల్లో చదువుతున్న 171 మంది విద్యార్థులలో 145 మంది ఉత్తీర్ణత సాధించగా, బాలురు 92 శాతం ఫలితాలతో తమ ప్రతిభను చాటుకున్నారు. ఇక బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విభాగంలో 30 మంది విద్యార్థులు హాజరుకాగా, వారు 96.97 శాతం అత్యుత్తమ ఫలితాన్ని సాధించి గిరిజన విద్యా సంస్థల స్థాయిని పెంచారు.

**ఖమ్మం జిల్లాలో రికార్డు స్థాయి ఉత్తీర్ణత**

ఖమ్మం జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ సంస్థలు ఫలితాల్లో మరింత జోరు కనబరిచాయి. జిల్లాలోని 10 ఆశ్రమ పాఠశాలలు, 8 వసతి గృహాలు, 2 బెస్ట్ అవైలబుల్ పాఠశాలల నుండి మొత్తం 552 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, వారిలో 524 మంది ఉత్తీర్ణత సాధించి 94.93 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. గిరిజన విద్యార్థులు ఇంతటి భారీ స్థాయిలో విజయం సాధించడం పట్ల పీఓ బి.రాహుల్ హర్షం వ్యక్తం చేస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, వారికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# గురుకులాల జైత్రయాత్ర

## పదో తరగతి ఫలితాల్లో గిరిజన విద్యార్థుల సరికొత్త రికార్డు

### శత శాతం ఉత్తీర్ణతతో మెరిసిన కళాశాలలు


### ఖమ్మం రీజియన్‌లో అద్భుత ప్రదర్శన.. విజేతలకు ఐటీడీఏ పీఓ అభినందనలు

**కొత్తగూడెం, ఏప్రిల్ 29(నినాదం)**

పదవ తరగతి ఫలితాల్లో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు అద్భుతమైన ఫలితాలను సాధించాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖమ్మం రీజియన్ పరిధిలోని పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థల విద్యార్థులు తమ మేధస్సుతో జాతీయ స్థాయి ప్రమాణాలకు తగ్గట్టుగా మార్కులు సాధించి గురుకులాల ప్రతిష్టను పెంచారు. రీజియన్ వ్యాప్తంగా మొత్తం 859 మంది బాలురు, బాలికలు పరీక్షలకు హాజరుకాగా, అందులో 845 మంది ఉత్తీర్ణత సాధించి ఓవరాల్‌గా 98.37 శాతం ఫలితాలను నమోదు చేశారు.

**శత శాతం ఉత్తీర్ణతతో మెరిసిన కళాశాలలు**

ఈ ఏడాది ఫలితాల్లో బాలికలు, బాలురు సమానంగా పోటీపడి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. భద్రాచలం,



మేఘన మణి తేజ గణేష్ కీర్తన రానా

సుదిమళ్ళ, మణుగూరు, అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం, వైరా బాలికల కళాశాలల నుండి 446 మంది విద్యార్థినులు హాజరుకాగా, 434 మంది ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా దమ్మపేట, కేఎస్డీ సైట్, గుండాల, ఎసఓఈ ఖమ్మం, సింగరేణి, తిరుమలయపాలెం బాలుర కళాశాలల్లో 413 మంది పరీక్ష రాయగా, కేవలం ఇద్దరు మినహా మిగిలిన 411 మంది పాసై అద్భుత ఫలితాలను అందించారు. ముఖ్యంగా వైరా (బాలికలు), దమ్మపేట (బాలురు), సింగరేణి (బాలురు), తిరుమలేయపాలెం (బాలురు), ఖమ్మం ఎసఓఈ (బాలురు) పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచాయి.

**టాప్ స్కోరర్ల ప్రభంజనం**

విద్యార్థులు సాధించిన మార్కులు వారి కృషితో పాటు గురుకులాల్లో అందుతున్న నాణ్యమైన బోధనకు నిదర్శనంగా నిలిచాయి. ఎసఓఈ ఖమ్మం విద్యార్థులు సిద్ధం రానా (583 మార్కులు), మణి తేజ (579 మార్కులు), మరియు గణేష్ (574 మార్కులు) అత్యుత్తమ స్కోరుతో జిల్లాలోనే టాప్ స్థానాల్లో నిలిచారు. వైరా బాలికల కళాశాల నుండి ధారావత్ దేశ్విక శ్రీ (567), దుగ్గిరాల అలేఖ్య (564) మెరుగైన మార్కులు సాధించగా, భద్రాచలం మేఘన (556), సుదిమల్ల కీర్తన (556) కూడా అగ్రశ్రేణి మార్కులతో రాణించారు.

**విజేతలకు ఐటీడీఏ పీఓ అభినందనలు**

పదో తరగతిలో ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన ఆయా ఇన్స్టిట్యూషన్ల ప్రిన్సిపాళ్లకు మరియు బోధనా సిబ్బందికి పీఓ బి. రాహుల్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

గురువారం । తెలంగాణ
30 ఏప్రిల్ 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పారిశ్రామిక అనుమతులకు వేగం పెంచాలి
## కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 29 (నినాదం):** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, టీజీఐపాస్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన టీజీఐపాస్ సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులపై సమగ్రంగా చర్చించారు.ప్రత్యేకంగా పరిశ్రమలకు సంబంధించిన కోల్ , ఇథనాల్ ముడి పదార్థాల కేటాయింపుపై సమీక్ష నిర్వహించి, ఒక కోల్ అప్లికేషన్‌కు అనుమతి మంజూరు చేయడం జరిగింది. అలాగే SC/ST పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంగా T-PRIDE కింద 5 సబ్సిడీ దరఖాస్తులకు ఆమోదం తెలిపినట్టు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, పరిశ్రమల స్థాపనకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, పరిశ్రమల శాఖ జీఎం తుల్జా నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో కాకతీయ ప్రభంజనం .....



**మంథని ఏప్రిల్ 29 (నినాదం):** పదవ తరగతి ఫలితాల్లో కాకతీయ ప్రభంజనం సృష్టించింది. తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో మంథని పట్టణానికి చెందిన కాకతీయ ఉన్నత పాఠశాల ఏకంగా 29 మందికి 500 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించింది. కాకతీయ పాఠశాలకు చెందిన విద్యార్థిని దుద్దిల్ల ఆరాధ్య 600 మార్కులకు 577, వినీత 576, హర్ష శ్రీ 572, గాయత్రి 572, శ్రీనిధి 562, అలేఖ్య 555, సాయి చందు 555, ధనశ్రీ 553, ధనుష్ చంద్ర 553 మార్కులు సాధించారు. 550 పైగా 9 మంది విద్యార్థులు సాధించడం విశేషం. వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన అద్భుత విజయానికి విద్యార్థులకు కృషి, ఉపాధ్యాయుల అంకిత భావం, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణాలుగా నిలిచాయని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాకతీయ పాఠశాల నుండి అత్యుత్తమ మార్కులు సాధించడం ఆనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నట్లు ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10 ఫలితాల్లో మైనార్టీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం
### అభినందించిన ప్రిన్సిపల్ చంద్రకుమార్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 29(నినాదం):** పదవ తరగతి ఫలితాల్లో సుల్తానాబాద్ మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులోని మైనార్టీ గురుకుల (బాయ్స్ 3) విద్యార్థులు అద్భుత ప్రభంజనాన్ని సృష్టించారని ప్రిన్సిపాల్ చంద్రమోహన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 41 మంది విద్యార్థులుపరీక్షలకు హాజరై, 41 మంది విద్యార్థులూ ఉత్తీర్ణులై వంద శాతం ఫలి తాన్ని నమోదు చేయడం విశేషం అని అన్నారు. వారిలోబీ. శ్రీ చరణ్ 564/600,బి. అభిరామ్ 5 64/600 మార్కులు సాధించి మండల స్థాయి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు.అదేవిధంగా, ఈ విద్యాసంస్థకు చెందిన మొత్తం 17 మంది విద్యా ర్థులు 500కు పైగా మార్కులు సాధించడం గర్వకారణం అని , విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల నిర్వహణ యొక్క సమిష్టి కృషి అన్నారు. విద్యార్థుల పట్టు దల, కష్టపడి చదివిన తపనను అభినందించారు. అలాగే ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ, భవి ష్యత్తులో ఇంకా ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ అద్భుత ఫలితంతో బాయ్స్-3 విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి చాటుకుని, పాఠశాల ప్రతిష్టను మరింతగా పెంచారని ఆనం దించారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.....
**మార్కెట్ కమిటీ చైర్మన్ మినపాల ప్రకాష్ రావు.....**
**పూసల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్....**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 29(నినాదం):** రైతుల అభ్యున్నతినీ దృష్టిలో పెట్టుకొని పండించి న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుండగా వ రి ధాన్యం చివరి గింజ వరకు సేకరిస్తామని వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు స్పష్టం చేశారు. బుధవారం మున్సిపల్ కేం ద్రంలోని పూసలలో సుల్తానా బాద్ పిఎసిఎస్ ఆ ధర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు వేగోళం అబ్బయ్యగౌడ్, సీఈ వో బూర్గు సంతోష్ తో కలిసి ఆయన ప్రారంభిం చా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రై తులు వరి ధాన్యాన్ని నిబంధనలు ప్రకారం ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచిం చారు. అవసరమైన ప్రతి చోట ప్రభుత్వం దాన్యం కొను గోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండగా వాటిని అన్న దాతలు సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. మధ్య దళారులను ఆశ్రయించకుండా కొ నుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ఆర్థి కం గా ప్రయోజనం పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలు క సతీష్, సీఈవో బూరుగు సంతోష్ తో పాటు సి బ్బంది,స్థానిక కాంగ్రెస్ శ్రేణులు రైతులు తదిత రు లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ కొడుకు ఉత్తమ ప్రతిభ



**కోదాడ,ఏప్రిల్ 29(నినాదం):** అనంతగిరి మండలం పాలవరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ట్రాక్టర్ డ్రైవర్ మట్టపల్లి మేనేశ్వరరావు కుమారుడు మట్టపల్లి నరేందర్ 600 మార్కులకు గాను 514 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచాడు. తాజాగా వెల్లడైన పరీక్షా ఫలి తాల్లో ఈ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నాడు.సాధారణ రైతు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నరేందర్ తన చదువులో చూపిన కృషి, పట్టుద లతో మంచి ఫలితాన్ని సాధించాడు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు అతని ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయసులోనే ఇంత మంచి మార్కులు సాధించడం గ్రామంలో ఆనందాన్ని నింపింది. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ నరేందర్ క్రమశిక్షణతో చదివే విద్యార్థి అని, భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా నరేందర్ విజయాన్ని ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
**నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసిన తహసిల్దార్ రాములు**



**మునుగోడు, ఏప్రిల్ 29 నినాదం:** మునుగోడు నియోజకవర్గం. గట్టుప్పల్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు మండల తాహసిల్దార్ రాములు. అనంతరం వారు మాట్లాడుతూ, ధ్యానం కొనుగోలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. లారీల కొరత ఉండడంతో స్థానికులు లారీలు ఏర్పాటు చేస్తే కిరాయి ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతిరోజు రెండు లారీలు కొనుగోలు కేంద్రం నుంచి మిల్లులకు తరలించేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### అనంతగిరి మండల
## టాపర్‌గా డ్రైవర్ కుమార్తె



**కోదాడ,ఏప్రిల్ 29(నినాదం):** పదో తరగతి ఫలితాల్లో అనంతగిరి మండలం శాంతినగర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మాదా ప్రణీత 562 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. లక్కవరం గ్రామానికి చెందిన ప్రణీత తండ్రి లారీ డ్రైవర్‌గా, తల్లి కూలీగా పనిచేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను అధిగమించి ఆమె సాధించిన ఈ విజయం ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## గోడప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం):** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువతకు ఉద్యోగ కల్పన కొరకు ఏర్పాటు చేసిన జాబ్ మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో, బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీన ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళాలో అర్హులైన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని అన్నారు. పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా, https://satg.telangana.gov.in/prajapalana వెబ్ సైట్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు ఏర్పాటు చేయాలి



**వెల్దుర్తి, మాసాయిపేట / ఏప్రిల్ 29 ( నినాదం):** మాసాయిపేట మండల కేంద్రంలో అన్ని రకాల ప్రభుత్వ, కార్యాలయాలు బ్యాంకులు ఏర్పాటు చేయాలి. అని బిజెపి సీనియర్ నాయకులు ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు తుడుం సాయికుమార్, ముక్క యాదగిరి లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తుడుం సాయికుమార్, ముక్క యాదగిరి లు మాట్లాడుతూ మాసాయిపేట పేరుకే మండల కేంద్రంగా మారింది కానీ పూర్తి స్థాయిలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు లేకపోవడం, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ లేకపోవడం వల్ల వివిధ పనుల నిమిత్తం మాసాయిపేట మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మాసాయిపేటలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులు ఏర్పాటు చేయాలి అనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పది ఫలితాల్లో జోరు
## 90.58 శాతం ఉత్తీర్ణతతో మెరిసిన విద్యార్థులు

**బాలుర కంటే బాలికలదే పైచేయి**
**68 పాఠశాలల్లో 100% ఫలితాలు..**
**రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు 32వ ర్యాంకు**
**జూన్ 5 నుండి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు**
**భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం,ఏప్రిల్29(నినాదం):** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 90.58 శాతం ఉత్తీర్ణత సాధించి అద్భుత ప్రతిభను కనబరిచిందని జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అంకిత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12,703 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 11,506 మంది విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో బాలుర కంటే బాలికలే పైచేయి సాధించడం విశేషం; బాలురు 88.86 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, బాలికలు 92.21 శాతంతో వారి కంటే 3.35 శాతం మెరుగైన ఫలితాలను సాధించారు. జిల్లాలోని మొత్తం 302 పాఠశాలల్లో 68 పాఠశాలలు (42 ప్రభుత్వ, 26 ప్రైవేట్ యాజమాన్యాలు) నూటికి నూరు శాతం ఫలితాలు సాధించగా, జిల్లాలో ఎక్కడా సున్నా ఫలితాలు నమోదు కాకపోవడం విశేషం. ఫలితాల్లో మంచి మెరుగు సాధించినప్పటికీ రాష్ట్ర స్థాయిలో మాత్రం ఉత్తీర్ణతలో 32వ ర్యాంకు సాధించింది. తమ మార్కులపై అసంతృప్తిగా ఉన్న విద్యార్థులు రీకౌంటింగ్ లేదా రీ-వెరిఫికేషన్ కోసం ఈ నెల 14వ తేదీ లోపు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే, ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం జూన్ 5 నుండి 12 వరకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా మే 14 లోపు ఫీజు చెల్లించవచ్చని, ఆ తర్వాత 50 రూపాయల జరిమానాతో పరీక్ష ప్రారంభానికి రెండు రోజుల ముందు వరకు ఫీజు కట్టే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

## గోరక్షణ చట్టబద్ధంగా ఉండాలి: ఏసిపి శ్రీనివాస్ కుమార్
### చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు
### గోరక్షక దళ సభ్యులతో రామచంద్రాపురం ఏసిపి శాంతి సమావేశం





**రామచంద్రాపురం, ఏప్రిల్ 29 (నినాదం)** గోసంరక్షణ పేరుతో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని రామచంద్రాపురం ఏసిపి శ్రీనివాస్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో గోరక్షక దళ సభ్యులు మరియు స్థానిక పోలీస్ అధికారులతో ఆయన శాంతి సమావేశం నిర్వహించారు. ఏసిపి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు.

**చట్టంపై గౌరవం..** బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమంగా గోవులను తరలించే వారిపై ఇప్పటికే నిఘా ఉంచామని, అక్రమ రవాణాను గుర్తిస్తే కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. అయితే, గోరక్షక సభ్యులు వాహనాల డ్రైవర్లపై దాడులు చేయడం, చట్టాన్ని అతిక్రమించడం సరికాదని హెచ్చరించారు.

**పోలీసులకు సమాచారం..**
గోవుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అంతేకానీ స్వయంగా దాడులకు పాల్పడకూడదని సూచించారు.అవగాహన కార్యక్రమాలు: గోవంశ సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, దీని కోసం గ్రామ స్థాయిలో పశుపోషకులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

**గుర్తింపు కార్డు..**
నిబంధనల ప్రకారం గోరక్షణ చేసే వారికి తగిన గుర్తింపు ఇచ్చేలా కృషి చేస్తామని ఏసిపి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుకుదేవ్ జోషి లతో పాటు పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, బొల్లారం, చందానగర్ ఇన్‌స్పెక్టర్లు వినాయక్ రెడ్డి, జగన్నాథ్, నరేష్, రవీందర్ రెడ్డి, విజయ్ మరియు ఎస్.ఐ లు విజయ్ కుమార్, రామాంజనేయులు, పెద్ద సంఖ్యలో గోరక్షక దళ సభ్యులు పాల్గొన్నారు.

## గద్వాల్‌లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్
### బాలికల - 1 పాఠశాలకు 100% ఫలితాలు

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 29 ( నినాదం)** 2025-26 విద్యా సంవత్సరానికి గాను జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలికలు-1 , ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, విద్యా సంస్థకు గౌరవాన్ని తీసుకువచ్చిందని పాఠశాల ప్రిన్సిపల్ భవాని ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాల విద్యార్థులందరూ ఎస్-ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని, వీరిలో వి. సింధుజ 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి అత్యధిక మార్కులు పొందిన విద్యార్థినిగా నిలిచిందని తెలిపారు.విద్యార్థుల అద్భుత ప్రదర్శనపై ప్రిన్సిపల్ ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విజయానికి కారణమైన బోధన, బోధనేతర సిబ్బందికి వారి కృషి, నిబద్ధత, మార్గదర్శకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అక్బర్ పాషా ప్రిన్సిపల్, సిబ్బంది , విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మైనారిటీ బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఇది మరింత బలపరుస్తుందని తెలియజేశారు.

## చంచల్ చెర్వుపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థుల ఘన విజయం

**కోహెడ, ఏప్రిల్ 29 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో నిన్న ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో కోహెడ మండలంలోని చంచల్ చెర్వుపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలానికి గర్వకారణమయ్యారు.విద్యార్థుల్లో ఎల్లబోయిన అమూల్య 572 మార్కులు సాధించి ప్రతిభ చూపగా, సకినాల అభిలాష్ 547 మార్కులు, ఎల్లబోయిన అక్షిత 530 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిమ్మాపురం సంపత్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుడుగు రాజేందర్ విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు.




### కడెం ప్రాజెక్టును సందర్శించిన
## కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం):** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం సాయంత్రం కడెం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆపరేటింగ్ రూమ్ ను పరిశీలించారు. ప్రాజెక్టు కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం, ప్రస్తుత నీటిమట్టం, ఆయకట్టు, ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు, తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగారు. ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. భద్రత చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించు కుంటూ ఉండాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుంచే, ముందస్తు ప్రణాళికల ప్రకారం వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలం అధికారులు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ప్రాజెక్టు గేట్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ ప్రవీణ్ కుమార్, డిఈ వీరన్న, తహసిల్దార్ ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవో సునీత, సర్పంచ్ విజయ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సాయి మెరిట్ హైస్కూల్‌లో విద్య కుసుమాల వికాసం
### పదో తరగతిలో 100% ఉత్తీర్ణతతో రికార్డు




**ఖమ్మం ప్రతినిధి , ఏప్రిల్ 29: (నినాదం):** ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలోని సాయి మెరిట్ హైస్కూల్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. పరీక్షలకు హాజరైన 31 మంది విద్యార్థులందరూ ఉత్తీర్ణులై పాఠశాల ఖ్యాతిని మరింత పెంచారు.విద్యార్థులలో బెజవాడ మానస 580 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. కొయ హేమ 571 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీరితో పాటు మరో 16 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. అధిక మార్కులతో కూడిన ఈ ఫలితాలు పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య, ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులు నారాయణ, నాగ బిక్షం, ప్రసన్న, శ్రీనివాస్, సాయి తమ శిష్యుల విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం మెరుగైన ఫలితాలతో ముందుకు సాగుతున్న సాయి మెరిట్ హైస్కూల్ ఈసారి కూడా తన విజయ పరంపరను కొనసాగించింది. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొనగా, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభపై గర్వం వ్యక్తం చేస్తున్నారు.

### హైదరాబాద్ నగరానికి
## జింజర్ హోటల్




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 (నినాదం):** హైదరాబాద్ నగరానికి భారతదేశంలో అతిపెద్ద జింజర్ హోటల్ ను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ ప్రాంతం లో ఐ హెచ్ సి ఎల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ దీపికారావు బుధవారం ప్రారంభించినట్లు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... హైదరాబాద్ నగరంలో తమ బ్రాండ్ ను ప్రవేశించినట్లు వెల్లడించారు, ఫైనాన్షియల్ సర్వీస్, టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్, మెడికల్ టూరిజం, విద్య రంగాలతో పాటుగా ఒక సుస్థిరమైన సాంస్కృతిక గమ్యస్థానంగా కూడా వినియోగదారులను కలిగి ఉన్న హైదరాబాద్, దేశంలోనే కీలకమైన లాడ్జింగ్ మార్కెట్లో ఒకటి అని తెలిపారు. ఈ ప్రారంభంతో నగరంలో జింజర్ ప్రవేశిస్తుంది అని తెలిపారు. మధ్యస్థాయి విభాగంలో తన సరళమైన, విలాసవంతమైన, సేవలతో, నగరం యొక్క విభిన్నమైన డిమాండ్లను అందుకోవడానికి ఈ హోటల్ వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడిందని ఆమె అన్నారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ మెయిన్ రోడ్డు లోని జింజర్ హోటల్ విలాసవంతమైన ఆధునిక వసతులతో ఆకర్షిత హంగులతో హోటల్ మొత్తం 118 గదులు ఉన్నాయని తెలిపారు. ఈ హోటల్లో అన్ని రకాల అభిరుచులకు అనుగుణంగా రూపొందించిన జింజర్ యొక్క సిగ్నేచర్ క్యూమెన్ హోలిడే డ్రైవింగ్ రెస్టారెంట్లలో అతిథులు భోజనం ఆస్వాదించవచ్చని ఆమె అన్నారు. ఈ హోటల్లో ఫిట్నెస్ సెంటర్, సమావేశాలు, సదస్సులు, సామాజిక కార్యక్రమాలకు అణువుగా విశాలమైన బాంకెట్ సౌకర్యాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ జడేజా తెలంగాణ రాజధాని హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , వ్యాపార సేవలకు నిలయంగా ఉంది అని అన్నారు ఇక్కడ అధిక సంఖ్యలో విదేశీయ బహుళ జాతి కంపెనీలు కేంద్రీకృతమై ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జింజర్ హోటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మంథనిలో కృష్ణవేణి ప్రభంజనం
### 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత



**మంథని టౌన్ ఏప్రిల్ 29 (నినాదం):**మంథని పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన 2025-26 పదవ తరగతి ఫలితాల్లో మంథని మండల టాపర్ గా సి యెచ్ ఆశీశ్వర్ 600 మార్కులకు గాను 578 మార్పులతో మండల టాపర్ గా నిలిచారు. అలాగే టి పూజశ్రీ 578/600, వి అశ్రీత్ 573/600 మార్కులు సాధించారు. 500 మార్కులకు పైగా 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవడం విశేషం. ఉత్తమ ఫలితాలతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విధ్యార్థులకు, సహకరించిన పోషకులకు, ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి కృష్ణవేణి ప్రిన్సిపాల్ జాఫర్, డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## 10 ఫలితాలు విడుదల...
**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద...**
**జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదు..**
**రాష్ట్రస్థాయిలో 16వ స్థానం....**



**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్29 (నినాదం):** జిల్లాలో 2026 పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు జరిగిన ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాల్లో మొత్తం 7,488 మంది విద్యా ర్థులు, బాలురు 3674,బాలికలు 3814 హాజరుకాగా, వారిలో 7,316 మంది,బాలురు 3566,బాలికలు, 3750 ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదైందని,రాష్ట్ర స్థాయిలో పెద్దపల్లి జిల్లా 16వ స్థానాన్ని కైవసం చేసుకుందని ఆమె వెల్లడించారు.పదవ తరగతి ఫలితాల సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, విషయ బోధన ఉపాధ్యాయులకు, పాఠశాల విద్యాశాఖ సిబ్బందికి జిల్లా విద్యాశాఖాధికారి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## 10ఫలితాల్లో వివిఎం విద్యార్థి ప్రతిభ



**హుజూర్ నగర్ ఏప్రిల్ 29 (నినాదం):** బుధవారం వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో హుజూర్ నగర్ వివిఎం హై స్కూల్ లో చదువుకున్న కుమారి. ఇనుకుర్తి హాసిని తండ్రి డా.ఇనుకుర్తి అనిల్ కుమార్ పదవ తరగతి ఫలితాలలో 581 మార్కులు సాధించారు. కుమారి. హాసిని ప్రతిభ కనబరిచారు. కుటుంబసభ్యులు, వారి బంధువులు, స్నేహితులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,సిస్టర్స్ ఆమెను అభినందించారు.

## పదిలో అమ్మాయిలదే హవా

**మంచిర్యాల, ఏప్రిల్ 29(నినాదం):** విద్యార్థుల జీవితాల్లో తొలి అడుగు పదో తరగతి కీలకపాత్ర వహిస్తుంది. మొదటి మెట్టు సరిగా పడితే భవిష్యత్తు శుభారంభం చేసినట్టే. ఇందుకు తగ్గట్టు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను చాటాడు.తెలంగాణ లో పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంచిర్యాల జిల్లాలో అమ్మాయిలు సత్తా చాటారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లా 97.20 శాతం ఉతీర్ణతో పాటు రాష్ట్రస్థాయిలో 20వ స్థానం సాధించిందని డీఈవో యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 9684 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 9413 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఇందులో బాలురు 96.74 శాతం, బాలికలు 97.67 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పది అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు ఏప్రిల్ 30 నుంచి మే 14 వరకు పరీక్ష ఫీజులు చెల్లించవచ్చని తెలిపారు. పరీక్షలు జూన్ 5 నుంచి ప్రారంభమై 12 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఫలితాల్లో ఏవైనా సందేహాలు ఉంటే రికౌంటింగ్ లేదా వెరీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం
30 ఏప్రిల్
2026


# వ్యాపార అభివృద్ధి కోసమే రోడ్డు నిర్మాణం

**ప్రతిపక్షానివి నిరాధార విమర్శలు..**
**రైతులను ముంచిన ఘనత మీదే**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్**



**మంథని, ఏప్రిల్ 29 (నినాదం) :** మంథని పట్టణాన్ని వ్యాపార అభివృద్ధి కోసమే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టిందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ స్పష్టం చేశారు. బుధవారం మంథని గంగా ఒడ్డున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు విస్తరణ ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన వివరించారు.రైతుల రక్తం తాగింది మీరు.. న్యాయం చేస్తోంది మేము గత ప్రభుత్వ తీరుపై సెగ్గం రాజేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రైతులను నిలువునా ముంచిన ఘనత మీదే. తక్కువ పరిహారం ఇచ్చి, అర్ధరాత్రి వేళ మెగా కంపెనీ పేరిట రిజిస్ట్రేషన్లు చేయించి రైతుల కడుపు కొట్టారు" అని విమర్శించారు. దానికి భిన్నంగా, ప్రస్తుత ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇస్తున్న రైతులకు మార్కెట్ విలువ కంటే ఎనిమిది నుండి పది రెట్లు ఎక్కువ పరిహారం చెల్లిస్తోందని ఆయన గుర్తు చేశారు. గంగపై నిర్మిస్తున్న బ్రిడ్జి మరియు ఈ నూతన రోడ్డు పూర్తయితే మంథని పట్టణం వ్యాపారపరంగా అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రోడ్డు నిర్మాణం వల్ల ఒకరు లాభపడితే మరొకరికి నష్టం జరుగుతుందనే దుష్ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. అభివృద్ధి అనేది అందరి కోసం జరుగుతోందని, మొత్తం పట్టణ ప్రగతిని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.

**నిరాధార విమర్శలు చేస్తే ఊరుకోము**

ప్రతిపక్షాలకు ఆయన గట్టి హెచ్చరిక జారీ చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రతిపక్షం ఇచ్చే ఏ మంచి సూచననైనా ప్రభుత్వం స్వాగతిస్తుంది. కానీ, అదే పనిగా నిరాధార విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే సహించేది లేదు అని స్పష్టం చేశారు. మంథని పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రగతి చక్రం ఆగదని ఆయన పేర్కొన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్ పెంటరి రాజు, మాజీ సర్పంచులు ఆయిలి శ్రీనివాస్, వేల్పుల రాజు, దోరగొర్ల శ్రీనివాస్, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, నరెడ్ల ఓదెలు, గుండా పాపారావు, పేరవేణ లింగయ్య, ఆకుల శ్రీనివాస్, బెజ్జంకి దిగంబర్, ఉట్ల అనిల్, ఇందారపు అనిల్, కాశిపేట బాపు, సల్మాన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నేటి నుండి తిరు కళ్యాణ మహోత్సవములు



**హుజూర్ నగర్, ఏప్రిల్ 29 (నినాదం) :** మఠంపల్లి మండలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం మట్టపల్లి మహాక్షేత్రములో నేటితో అధ్యన ఉత్సవ కార్యక్రమములు బుధవారంతో ముగిసినవి. తదనంతరం శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవములు ది:29-04-2026 నుండి 04-05-2026 వరకు అత్యంతవైభముగా నిర్వహించబడును. ఇట్టి ఉత్సవములో భాగముగా సహాయ యాజ్ఞికులు శ్రీమాన్ హరికిరణాచార్యులు వారిచే మరియు దేవాలయ అర్చకులచే శాస్త్రోక్తముగా రాత్రి గం 7-00లకు విష్వక్షేన పూజ, పుణ్యాహమ్ ఆచార్యాది ఋత్విగ్వరణము, రక్షా బంధనము, అఖండ దీపారాధనము, మృత్యంగ్రహణం, అంకురారోపణము, ధ్వజారోహణము, నవకుంభారోపణము, అగ్ని ప్రతిష్ఠాపనము పూజా కార్యక్రములు జరిగినవి. ఇట్టి కార్యక్రమమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్, కార్యనిర్వహణాధికారి బి. జ్యోతి, దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, శ్రీనివాసాచార్యులు, బ్రహ్మాచార్యులు, ఫణి భూషణమంగాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణా చార్యులు, మార్తి లక్ష్మీ నరసింహమూర్తి, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**అన్నదాతలకు అవగాహన కార్యక్రమం**





**మునుగోడు, ఏప్రిల్29 (నినాదం):** మునుగోడు మండలం పులిపల్పుల రైతు వేదికలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ బాబు పాల్గొని రైతులకు అవగాహ న కల్పించారు. అనంతరం, డాక్టర్ రామకృష్ణ బాబు మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు నాణ్యమైన ఉత్పత్తులు సాధించాలంటే మేలైన మెలకువలు అవలంబించాలన్నారు.తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి నిచ్చే వంగడాలను వాడాలన్నారు. మండల వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడుతూ, ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని, రైతులు సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం వంటి పద్ధతులను అవలంబించాలన్నారు. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి వంగడాలను పండించాలన్నారు. ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వము ఆయిల్ పాముకు సబ్సిడీలు అందిస్తున్నాయి కాబట్టి రైతులు ఆయిల్ ఫామ్ పంటపై దృష్టి సారించాలని అవగాహన కల్పించారు. చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొటీ నారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వము అందిస్తున్న రాయితీలను మరియు శాస్త్రవేత్తల సలహాలను రైతులు పాటించాలని, సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. వేంరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు చెప్పే మెలకువలను పాటిస్తూ రైతులు ఖర్చు తగ్గించి దిగుబడి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు, మునుగోడు డివిజన్ ఆత్మ చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పద్మజ, ఉద్యానవన అధికారి విద్యాసాగర్, కంప సాగర్ శాస్త్రవేత్త సాయి ప్రియ, గ్రామ ఉపసర్పంచ్ పందుల అంజయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ, వహీద్, మార్కెటింగ్ డైరెక్టర్ ఉప్పరగోని నరసింహ, రైతులు బొలుగురి నరసింహ, అందుగుల యాదయ్య, బొల్లం సైదులు, బొలుగురి ముత్తయ్య, గోపాల్, శేఖర్ రెడ్డి, మహేష్, రమేషు, అశోకు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ సాధారణ సమావేశం

**29 అంశాలపై ఏకగ్రీవ తీర్మానం**
**మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 29 (నినాదం) :** పురపాలక సంఘ సాధారణ సమావేశం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యా లయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వ హించారు. ఈ సమావేశంలో 29 అంశాలపై చర్చిం చి ఏకగ్రీవముగాఆమోదించితీర్మానించినారు. ఇం దులో భాగంగా పట్టణములో వివిధ వార్డులలో సి సి డ్రైన్ సి సి రోడ్డుల నిర్మాణం చేయుట కొరకు, 1 వ వార్డులో గల మహిళా సంఘ భవన నిర్మాణం పూర్తి చేయుటకు, పలు వార్డులలో బోర్వెల్ వే యుటకు, వీధి దీపాలకు సంబంధించిన సమస్య లపై ఇట్టి సమా వేశములో పాల్గొన్న విద్యుత్ అధికారులకు పరిష్కరించుటకు గాను తెలుపనైన ది.ఇందిరమ్మ గృహనిర్మాణములవిషయములో బిల్లుల చెల్లింపు విషయములో సంబందిత ఎ ఇరికి తగు సూచనలు ఇచ్చుచు త్వరితగతిన బిల్లులు చెల్లింపు చేయుటకు అవసరమైన చర్య లు గైకొనుటకు ఆదేశించనైనది. ఈ సమావేశంలో ఛైర్మన్ బిరుదు రాధా కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్,గాజుల రాజమల్లు, కందునూరి సమత కుమార్ , గరిగె శోభా రాణి శ్రీనివాస్,బాకం సాయి కిరణ్ ,వర ప్రదీప్ ఊ ట్ల, చింతల రాజు తొర్రికొండ ప్రభాకర్ , కల్వల శం కరమ్మ ఓదెలు , అమిరిశెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి , వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్,గాదాసు మంజుల రవి , మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తో పాటు అధికారులు, ఎన్ పి డీసీఎల్ అధికారు లు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేస్తాం



**మంచిర్యాల, ఏప్రిల్ 29(నినాదం):** సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలు నమస్కరించకపోతే సమ్మె చేస్తామని ఏఐటి యుసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసఫ్ , ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ హెచ్చరించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ నరసయ్య భవన్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ బాడీ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. వారితోపాటు కేంద్ర నాయకులు, ఏరియా నాయకులు, అన్ని గనుల ప్రతినిధులు, వందలాది మంది కార్మికులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సహనాన్ని యాజమాన్యం బలహీనతగా భావిస్తే తీవ్రమైన పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేస్తే దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టు విధానంతో భర్తీ చేయడం, యూనియన్ల హక్కులను బలహీనపరచడం, సమ్మె హక్కుపై ఆంక్షలు విధించడం, పని గంటలు పెంచడం, వేతన భద్రతను దెబ్బతీయడం, గనుల భద్రతా ప్రమాణాలను తగ్గించడం వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయని తెలిపారు. సింగరేణి వంటి లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచి ప్రైవేటీకరణ దిశగా నడిపించే కుట్రలో భాగంగానే ఈ కోడ్స్ తెచ్చారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యానికి ఇప్పటికే జూన్ నెల వరకు గడువు ఇచ్చామని స్పష్టం చేశారు. ఆలోపు సమస్యలు పరిష్కరించకపోతే ఆర్టీసీ కార్మికుల తరహాలో నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని, గనుల ఉత్పత్తి నిలిచిపోయే స్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్మికుల చెమటతో నడిచే సింగరేణిని కార్మికుల గళంతోనే కదిలిస్తామని అన్నారు. ప్రభుత్వం నుండి సింగరేణికి రావలసిన 50 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కొత్త గనులను ప్రారంభించి ఉపాధి అవకాశాలు పెంచాలన్నారు. ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డు సమావేశాలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసుల పేరుతో కార్మికులపై వేధింపులు ఆపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య , సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా, వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరీ కొమురయ్య ఆఫీస్ బేరర్స్, జిఎం చర్చల ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖర్, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు, కమిటీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# శాంతినికేతన్ కే గౌరవం తీసుకొచ్చిన పాఠశాల పదవ తరగతి విద్యార్థులు

**టెన్త్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత**



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురిలో గల శాంతినికేతన్ హైస్కూల్ పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. బుధవారం వెలువడిన ఎస్ఎస్సీ ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించి తమ విజయ పరంపరను కొనసాగించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో సత్తా చాటారు. వారిలో డి.ఎస్. శ్రీనిధి 568 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలవగా, ఎస్. రాజేశ్వరి 564, కె. వర్ష షరీఫ్ 558, ఎ. శ్రీనిధి 556, పి. శ్రీరాగ్ని 554, జాహ్నవి 553 మరియు టి. సాత్విక 552 మార్కులతో తమ ప్రతిభను చాటారు. పాఠశాల నుండి మొత్తం 53 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించడం విశేషం. ఈ ఘనవిజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల డైరెక్టర్ పద్మనాభ గౌడ్, కరస్పాండెంట్ భగవతి, ప్రధానాచార్యులు డి. శ్రీకాంత్ మరియు అకాడమిక్ ఇంచార్జ్ శివానంద్ అభినందించారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల కష్టానికి ఈ ఫలితాలే నిదర్శనమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా నిలవడం పట్ల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది

# కడెం ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ ప్రతినిధి, కడెం: ఏప్రిల్ 29 (నినాదం):** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం సాయంత్రం కడెం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆపరేటింగ్ రూమ్ ను పరిశీలించారు. ప్రాజెక్టు కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం, ప్రస్తుత నీటిమట్టం, ఆయకట్ట, ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు, తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగారు. ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. భద్రత చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుంచే, ముందస్తు ప్రణాళికల ప్రకారం వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలం అధికారులు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ప్రాజెక్టు గేట్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ ప్రవీణ్ కుమార్, డిఈ వీరన్న, తహసిల్దార్ ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవో సునీత, సర్పంచ్ విజయ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ వైద్యుల సంఘం ఎన్నికలు విజయవంతం

**జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ రచ్చ రఘు ఘన విజయం..**

**జిల్లా అధ్యక్షునిగా 2 సంవత్సరాల పాటు కొనసాగింపు...**



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 29 (నినాదం) :** నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ గుర్తింపు పొందిన సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన జిల్లా ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి,రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నరహరి మార్గదర్శకత్వంలో, జిల్లా స్థాయి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. రాజేష్ గౌడ్ సమర్థంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా లోని ప్రభుత్వ మెడికల్ కళాశాల,ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి, ఏరియా ఆసుపత్రిలు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (గ్రాంజం) మరియు వైద్య విధాన పరిషత్కు చెందిన ప్రభుత్వ వైద్యులు కలిపి మొత్తం 70 మంది ఓటర్లలో 60 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 2 ఓట్లు చెల్లనివిగా ప్రకటించబడ్డాయి.

**ఓట్లఫలితాలు:**

డాక్టర్ రచ్చ రఘు -31 ఓట్లు
సమీప ప్రత్యర్థి డాక్టర్ శేఖర్-27 ఓట్లు

ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్,జనరల్ సర్జన్ డ విభాగాధిపతి (నూణ) డాక్టర్ రచ్చ రఘు గెలుపొందారు.నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అధికారికంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.రాజేష్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, "నాపై విశ్వాసం ఉంచి అత్యధిక ఓట్లతో గెలిపించిన ప్రతి సహచర వైద్యుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు.ప్రభుత్వ వైద్యుల హక్కులు,సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తాను.జిల్లాలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగు పర్చేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ ఎన్నికలతో జిల్లాలో ప్రభుత్వ వైద్యుల ఐక్యత మరింత బలపడటంతో పాటు,వారి సమస్యల పరిష్కారానికి బలమైన వేదిక ఏర్పడిందని వైద్యులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ డాక్టర్ల జిల్లా అధ్యక్షునిగా రెండు సంవత్సరాలపాటు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ వైద్యుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తానని అన్నారు.

# చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, ఏప్రిల్ 29 (నినాదం) :** చలివేంద్రాలు ఏర్పాటు ఎంతో అభినందనీయం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఇందిరానగర్ కాలనీ. కానాజిగూడ. భూదేవి నగర్. చలివేంద్రమును ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ లతో కలిసి ప్రారంభించారు. మండుటెండలకు దాహార్తి నుండి ఉపశమనం పొందుటకు ఈ చలివేంద్రం లు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మోసిన్, విజయ శేఖర్, దేవయ్య గౌడ్, సంతోష్ కుమార్ ,వీరేష్,




సదానంద్ జెడి నర్సింగ్, రాజేందర్ ,జమ్మిదార్ ,తాజ్ బాయ్, రంజిత్, రాజు, రాజేష్ ,సత్తి జనార్ధన్ ,అనిల్ కుమార్, ఫరీద్, సుదర్శన్, యాదగిరి గౌడ్ ,శివ, పాల్గొన్నారు

# కలెక్టరేట్ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం):** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లో గల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఆహారం బాగుందని సిబ్బందికి ప్రశంసలు తెలియజేశారు. ప్రజలకు అధికారులకు సిబ్బందికి ప్రతిరోజు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం యుపిఐ ద్వారా కలెక్టర్ డబ్బులు చెల్లించారు. కలెక్టర్ తో పాటుగా అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో భోజనం చేశారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 30 ఏప్రిల్ 2026


# బైపాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం

**ఒకరు మృతి మరొకరి కాలుకు గాయం**

**గ్రామస్తుల రాస్తారోకో**





**మిర్యాలగూడ, ఏప్రిల్29(నినాదం) :** మిర్యాలగూడ బైపాస్ రోడ్ లో రెండు బైకులను ఢీ కొట్టిన కారు ఒకరి మృతి మరొకరికి గాయాలు ఆయన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణం నార్కెట్పల్లి – అద్దంకి స్టేట్ హై వే బై పాస్ రోడ్డుపై నందిపాడు వద్ద సాయంత్రం పట్టణ బైపాస్ రోడ్డు గుండా గుంటూరు హైవే నుండి వేగంగా వస్తున్న కారు నడుపుతున్న వ్యక్తి నందిపాడు గ్రామ సమీపంలోని స్పీడ్ బ్రేకర్లను చూసుకోకపోవడంతో కారు అదుపుతప్పి అటువైపుగా మోటార్ సైకిల్ పై వెళుతున్న మైసమ్మకుంట తండాకు చెందిన మెగావత్ భాస్కర్ ను ఢీ కొట్టింది పక్కనే మరో మోటార్ సైకిల్ పై కూర్చుని ఉన్న కురియా తండాకు చెందిన ధనావత్ మంగతా(55)ను కారు ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. కాలుకు గాయమైన భాస్కర్ ను స్థానికులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

**ప్రమాదానికి కారణమైన వైన్ షాపులను మూసివేయాలి**

మిర్యాలగూడ బైపాస్ రోడ్డు నందిపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి పక్కనే ఉన్న వైన్ షాపులే కారణం అంటూ గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. బైపాస్ రోడ్డు సమీపంలో వైన్ షాపు ఉండటం వల్ల మద్యం సేవించడానికి వచ్చిన ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తూ రాస్తారోకో నిర్వహించారు. సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు అటు ఇటు వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడింది. తక్షణమే వైన్ షాపులను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. నందిపాడు బైపాస్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంత్రులు హడావుడిగా శంకుస్థాపన చేసి సంవత్సర కాలం కావస్తున్న ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు మరెన్నో చూడాల్సి వస్తుందని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫ్లైఓవర్ నిర్మాణానికి పూనుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకించండి: ఏఐయుకేఎస్



**అమరచింత, ఏప్రిల్ 29, (నినాదం):** భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు అరుణ్ కుమార్, ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి వెంకటయ్య టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు సిరాజు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ భారత ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఆత్మకూరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఈనెల 11, 12, 13 తేదీల్లో కొత్తగూడెంలో జరిగే సభలను విజయవంతం చేయాలని గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశంలో కోట్లాదిమంది రైతులు ఆకలితో అలమటిస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రైతుల పంటలకు గ్యారెంటీ చట్టం కావాలని రైతాంగం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మహాసభలకు రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు మనీ వర్ధన్ నాగన్న కురుమన్న నారాయణ శ్రీను భగవంతు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్ నందిని



**అమరచింత, ఏప్రిల్ 29, (నినాదం):** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నందిని బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 536/600 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది. పాఠశాలలో 97% బాలికలు ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం శారద తెలిపారు. మండల టాపర్ గా సత్తా చాటిన నందిని జిల్లా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు ఆదాము , విమల టీచర్, శ్రీనివాసులు , శేశికళ టీచర్, చంద్రకళ టీచర్, మమత టీచర్. నందినిని అభినందించారు.

## తండ్రి మరణించిన పదిలో సత్తా చాటిన విద్యార్థి విద్యాసాగర్



**అమరచింత, ఏప్రిల్ 29, (నినాదం):** తండ్రి మరణించినా పుట్టడు దుఃఖంలో ఉండి కూడా పదవ తరగతి పరీక్షలు రాసి మార్కుల్లో అదరగొట్టాడు నందిమల్ల ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన విద్యార్థి విద్యాసాగర్. అమరచింత మండలం నందిమల్ల ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన హరిజన విద్యాసాగర్ పరీక్షలు రాస్తుండగా తండ్రి హరిజన జలంధర్ అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి అంత్యక్రియలు చేయాల్సి ఉండగా విద్యార్థి గుండె నిబ్బరంతో పదో తరగతి పరీక్షలకు వెళ్లి రాశాడు. విద్యార్థి ఈర్లదిన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాశాడు. బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల్లో 486/600 మార్కులు సాధించి సత్తా చాటాడు. తండ్రి మరణించిన మొక్కవోని దీక్షతో పరీక్షలు రాసి విద్యార్థి అత్యధిక ప్రతిభ చాటడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు, నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామ ప్రజలు విద్యార్థి విద్యాసాగర్ ను అభినందనలతో ముంచెత్తారు.

## మండల టాపర్‌గా రంగాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



**పెబ్బేరు ఏప్రిల్ 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలను బుధవారం ఎస్ఎస్ సి బోర్డు ప్రకటించింది. పెబ్బేరు మండలంలోని రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 44 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు మండల విద్యాధికారి జయరాములు తెలిపారు.పదవ తరగతి పరీక్షల్లో రంగాపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి టి.భీమేష్ 544/600 సాధించి మండల టాపర్ గా నిలిచినట్టు మండల విద్యాధికారి జయరాములు తెలిపారు. మండలంలో మొత్తం 88 శాతం ఉత్తర్ణత సాధించారని, 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో మొదటి స్థానంలో రంగాపురం జిల్లా పరిషత్ పాఠశాల నిలిచిందని తెలిపారు.మండల టాపర్ గా నిలిచిన టి.భీమేష్ ను మండల విద్యాధికారి విజయ్ కుమార్,ఉపాధ్యా యులు గోవర్ధన్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులు అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన పెబ్బేరు మోడల్ స్కూల్



**పెబ్బేర్, ఏప్రిల్ 29 (నినాదం):** తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించింది. ఈరోజు విడుదలైన ఫలితాల్లో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా స్థాయిలో రికార్డు సృష్టించింది. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 96 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులయ్యారు. పూరు హర్షిత 577 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అత్యున్నత ర్యాంక్‌ను కైవసం చేసుకుంది.14 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. మెహనాజ్ (535), పూరు భార్గవి (534), బి.శ్రీజ (531), జి.హర్షిత (529), కె.పూజ (528), బి.హర్షిత (525), బి.కావ్యామృత (520), సుమేరా తస్లీమ్ (514) మార్కులతో ప్రతిభ కనబరిచారు. బి.హర్షిత ఇంగ్లీష్‌లో 100కు 100 మార్కులు సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి, అత్యధికంగా 577 మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందం, విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన జయ



**కోదాడ,ఏప్రిల్ 29(నినాదం):** కోదాడ పట్టణంలోని జయ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభను కనబరుస్తూ ప్రభంజనం సృష్టించారు. బుధవారం పాఠశాల కరస్పాండెంట్ జయ వేణు గోపాల్ మాట్లాడుతూ పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన మొత్తం 149 మంది విద్యా ర్థులూ 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఈ ఫలితాలలో 10 మంది విద్యార్థులు 570 పైగా మార్కులు సాధించగా, 24 మంది 560 పైగా, 48 మంది 550 పైగా మార్కులు సాధించారు. మొత్తం 124 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి జయ పాఠశాల సత్తా చాటారు అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో టి శ్రీజ రెడ్డి 593 మార్కులతో మొదటి స్థానం సాధించగా, ఎస్.కె. హీరా తన్వీర్ 588 మార్కులతో రెండవ స్థానం, ఎమ్. త్రినయని 579 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, కృషి చేసిన అధ్యాపక బృందం, సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు, ప్రధానో పాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత



**చింతపల్లి, ఏప్రిల్ 29 (నినాదం) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల ప్రథమ ఉపాధ్యాయురాలు రామావత్ లక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో పదవ తరగతిలో 52 మంది విద్యార్థులు ఉండగా 51 మంది విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. పదవ తరగతిలో కొడిదాల దేవిక 529 , ఎడమోని శివాని 519, ఏనమోని సుష్మిత 510, తూటిపల్లి నందిని 503 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆ పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండల స్థాయిలో న్యూ ప్రజ్ఞ పాఠశాల విద్యార్థుల విజయ పరంపర

**మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం**

**మునగాల ,ఏప్రిల్ 29, (నినాదం):** 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించి బుధవారం ప్రకటించిన పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో న్యూ ప్రజ్ఞ పాఠశాల విద్యార్థుల విజయపరంపర కొనసాగింది, మండల స్థాయిలో 2026 రాజు ఫలితాలలో దేశగాని శ్రావణి555 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, వల్లోజు వెంకట నాగ చైతన్య548 మార్కులతో ద్వితీయ స్థానం , ఎండి ఫర్ హన 547 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి తెలిపారు, బుధవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలతో పాటు, తమ పాఠశాల నుండి 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని అదేవిధంగా, 22 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారని, మండల స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని, తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిపిఎస్ విదానం రద్దు చేయాలని రైతుల వినతి




**కమలాపూర్ ఏప్రిల్ 29 (నినాదం) :** వరి ధాన్యం కొనుగోలు లో జి పి ఎస్ ఆన్లైన్ విధానం రద్దు చేయాలని కోరుతూ రైతులు తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. వరి ధాన్యం కొనుగోలులో జి పి ఎస్ విధానం పెట్టడంతో వరి ధాన్యం కొనుగోలు జరగడం లేదని దానిని పూర్తిగా ఎత్తివేయాలని కోరుతూ మండలంలోని శంభునిపల్లి గ్రామ రైతులు బుధవారం స్థానిక తహశీల్దార్ సురేష్ కు వినతిపత్రం అందజేశారు.కొనుగోలు కేంద్రాలలో వరి దాన్యం త్వరితగతిన కొనుగోలు జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు తహశీల్దార్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శంభునిపల్లి రైతులు కట్కూరి అశోక్ రెడ్డి , గువ్వాటి హరికృష్ణ, దుంద్ర గోపాల్, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, పెండ్యాల తిరుపతిరెడ్డి, కట్కూరి శ్రీకాంత్ రెడ్డి, మోడెం సామ్రాజ్యం, మోకడే మల్లయ్య, దొంగల కృష్ణారెడ్డి, వైదుగుల దేవేందర్ రెడ్డి, వైదుగుల సమ్మిరెడ్డి, వైద్యుల జైపాల్ రెడ్డి, పెండ్యాల హర్షిత్ రెడ్డి, పెండ్యాల రామకృష్ణారెడ్డి, పెండ్యాల యాపాల్ రెడ్డి, వేములపల్లి నాగరాజు, కోరుట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతిలో సత్తా చాటిన లోహిత



**హుజూర్ నగర్ ఏప్రిల్ 29 (నినాదం) :** సూర్య పేట జిల్లా మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా సర్పంచ్ బానోతు అరుణా దేశ్ పాండు నాయక్ దంపతుల కూతురు లోహిత (మహీ) పదవ తరగతి పరీక్షలో మఠంపల్లి మండలంలో 578/600 మొదటి ర్యాంకు సాధించారు.మొదటి ర్యాంకు సాధించిన లోహిత కు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు,బంధువులు స్నేహితులు అభినందనలు తెలిపారు.

## నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ ఎన్.రవి



హనుమకొండ, ఏప్రిల్ 29,(నినాదం): మే నెల 3న నిర్వహించనున్న నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమన్వయ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ మే 3తేదీన (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నీట్ పరీక్ష ను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దివ్యాంగ అభ్యర్థులకు సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష సమయం ఉండే విసులుబాటును కల్పించామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 8 పరీక్షా కేంద్రాల్లో 4,320 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. వరంగల్ ఎన్ఐటీలో రెండు కేంద్రాలు ఉండగా, సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో–ఎడ్యుకేషన్), కాకతీయ డిగ్రీ కళాశాల, యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, లాల్ బహుదూర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే ప్రవేశం కల్పించబడుతుందని, 1:30 గంటలకు గేట్లు మూసివే స్తారని ఆయన స్పష్టం చేశారు. ఆలస్యంగా వచ్చే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. అందువల్ల అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.పరీక్ష సమయంలో భద్రతా పరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 అమలు చేయాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండేలా చూడాలని, ప్రశ్నాపత్రాల రవాణా, జవాబు పత్రాల భద్రతకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఒక పోస్టుకార్డు సైజు ఫోటో, ఒరిజినల్ గుర్తింపు కార్డు,వాటర్ బాటిల్ మాత్రమే తీసుకురావాలని తెలిపారు. పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్ వంటి స్టేషనరీ వస్తువులు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, క్యాలిక్యులేటర్లు, ఇయర్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, అలాగే వాలెట్, గాగుల్స్, హ్యాండ్ బ్యాగ్, బెల్ట్, క్యాప్, షూస్ వంటి వస్తువులను అనుమతించరని ఆయన స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలోనే ఇన్విజిలేటర్లు పెన్నులను అందజేస్తారని తెలిపారు. పరీక్ష సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచిస్తూ, విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాల్సిందిగా, ఆర్టీసీ అధికారులు అభ్యర్థుల రాకపోకలకు తగిన బస్సులను నడపాల్సిందిగా, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి కేంద్రంలో ఫస్ట్ ఎయిడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాల్సిందిగా ఆదేశించారు. అలాగే తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నీట్ జిల్లా కోఆర్డినేటర్ భిక్షపతి, ఏసీపీ నరసింహారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, విద్యాశాఖ అధికారులు, ఆర్టీసీ, పోస్టల్, విద్యుత్ శాఖల ప్రతినిధులు మరియు పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## బ్రాండెడ్ పేర్లతో మోసం

**నకిలీ కాఫీ సిగరెట్ల విక్రయ ముఠా గుట్టురట్టు**

**ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు**



**కోదాడ,ఏప్రిల్ 29(నినాదం):** బ్రాండెడ్ పేర్లతో మోసం చేస్తూ.. నకిలీ కాఫీ సిగరెట్ లను విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టయింది... కోదాడని కేంద్రం గా చేసుకుని బ్రాండెడ్ పేర్లతో నకిలీ కాఫీ, సిగరెట్లను అమ్ముతున్న ముగ్గురు ని కోదాడ పట్టణ పోలీసులు మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.. పట్టణ సీఐ శివ శంకర్ గౌడ్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. హైదరాబాదు నుండి నకిలీ బ్రు కాఫీ ప్యాకెట్లు, నకిలీ గోల్డ్ ఫ్లాక్ సిగరెట్లు ఇతర సరుకులను తెచ్చి ముఠా సభ్యులుకోదాడ నియోజకవర్గంలో పాటు పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్నారు.. విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ పోలీసు బృందం కోదాడ పట్టణంలోని వెంకటేశ్వర నగర్ లోఆకస్మిక దాడులు నిర్వహించి సుమారు మూడు లక్షల రూపాయల విలువైన సరుకును స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్టు పేర్కొన్నారు. ప్రముఖ బ్రాండ్ల పేరుతో ఈ ముఠా ప్రజలను మోసం చేస్తున్నారని వెల్లడించారు.. నకిలీ సరుకులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని.. అనుమానస్పద ఉత్పత్తులపై పోలీసులకు సమాచారం అందించాలని పట్టణ సీఐ పేర్కొన్నారు

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ

30 ఏప్రిల్ 2026


## అభయాంజనేయ స్వామి ధ్వజస్తంభం-బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టలకు హాజరైన కందాళ



**పాలేరు ఏప్రిల్ 29( నినాదం)**
పాలేరు నియోజకవర్గ: కూసుమంచి మండలం కోక్యతండా గ్రామం నందు శ్రీ అభయాంజనేయ స్వామి,బొడ్రాయి, ధ్వజస్తం,ముత్యాలమ్మ విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి కందాళ,భక్తి మార్గంలో నడుస్తూ సేవా దృక్పథంతో మంచి మనసు దైవదర్శనం స్వీకరించారు
గుడి నిర్మాణం కొరకు 500116/- రు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో,కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులందరూ భక్తి మార్గంలో నడవాలి మీకు ఎప్పుడు ఏ చిన్న సమస్య వచ్చినా అప్పుడు ఎలా ఉన్నాను ఇప్పుడు కూడా అలాగే ఉన్నాను దేవుని ఆశీస్సులు ఎప్పుడూ మీకు తోడుంటాయి. మన గ్రామ అభివృద్ధికి ఆలయ నిర్మాణానికి సహాయం అందించిన వారిని మనం తోడుండాలి అలాగే ఆలయ కమిటీ సభ్యులు కలిసి కందాళ ఉపేందర్ రెడ్డి ని ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు..

## ఘనంగా తెలంగాణ జన సమితి నాలుగో ఆవిర్భావ దినోత్సవం..



**పాలేరు ఏప్రిల్ 29( నినాదం )**
నేలకొండపల్లి కేంద్రంలో తెలంగాణ జన సమితి నాలుగో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో తెలంగాణ జన సమితిని విస్తరించేందుకు మండల, గ్రామ స్థాయి నాయకత్వం కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని పెంపొందించాలని సూచించారు.
మే 12న హైదరాబాద్‌లో జరగనున్న పార్టీ ప్లీనరీ సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగితే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలపడుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ మరవదని, వారి సేవలను గుర్తిస్తూ వారికి అండగా నిలుస్తుందని మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందటి వెంకటేశ్వర్లు, తీగ రాములు, అమ్మటు వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం తదితరులు పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## ఆధ్యాత్మిక శోభితం కోక్యాతండా..

### కన్నులపండువగా కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ

### వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు

### నిర్వహించిన మంత్రి పొంగులేటి



**పాలేరు ఏప్రిల్ 29( నినాదం):** కూసుమంచి : మండలంలోని కోక్యాతండాలో బుధవారం ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభం, నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**మంత్రోచ్ఛారణలతో మార్మోగిన తండా..**
ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో ఆయన పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు... శాస్త్రీయ సాగుతో లాభాలు

### ఎరువుల వినియోగం తగ్గించి ఖర్చు తగ్గించండి

### వ్యవసాయ నిపుణుల సూచనలు



**నల్లబెల్లి, ఏప్రిల్ 29 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నారావుపేట, రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగు ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం బుధవారం కన్నారావుపేట గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల సారం తగ్గిపోవడమే కాకుండా పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని హెచ్చరించారు. వరి పంటలో సిఫారసు చేసిన పరిమితి మేరకు 100 కిలోల యూరియా, 50 కిలోల డీఏపీ, 25 కిలోల పోటాష్ మాత్రమే వినియోగిస్తే సరిపోతుందని తెలిపారు. దీని ద్వారా దిగుబడి నిలకడగా ఉండటంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. అవసరానికి మించి పురుగుమందులు, గడ్డి మందులు, తెగులు మందులు వాడటం వల్ల రైతులపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశముందని చెప్పారు. అందువల్ల ప్రభుత్వ సిఫారసుల మేరకే ఎరువులు, మందులు వినియోగించాలని సూచించారు.రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. పంట నష్టపరిహారం పొందడంలో ఇవి కీలక ఆధారాలుగా,ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సాగునీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నీటిని వృథా చేయకుండా ఆదా చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడవచ్చని తెలిపారు. చెరువులు, కాలువలు, నీటి నిల్వల సంరక్షణలో రైతుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

పంట మార్పిడి (క్రాప్ రొటేషన్ ) ప్రాముఖ్యతను వివరించిన శాస్త్రవేత్తలు, వరి పంటకు ముందు పచ్చి ఎరువుల పంటలు వేసుకోవడం, తరువాత పెసర్లు, మినుములు, బబ్బర్లు వంటి పప్పుదినుసులు పండించడం వల్ల నేలలో నత్రజని శాతం పెరిగి భూమి సారం మెరుగుపడుతుందని చెప్పారు. ఈ పంటలను నేలలో కలిపి దున్నడం ద్వారా సహజ ఎరువుల ప్రభావం లభిస్తుందని తెలిపారు. చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, చెట్లు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, పీడీ ఆత్మ విజయ నిర్మల, శాస్త్రవేత్తలు డాక్టర్ సి.హెచ్. రాములు, డాక్టర్ జి. పద్మజ, మండల వ్యవసాయ అధికారి రజిత, వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వభాను, వ్యవసాయ విద్యార్థులు మాలిని, నందిని పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ పల్నాటి మూర్తి, ఉప సర్పంచ్ కొండ రవి, వార్డు సభ్యులు దేవేందర్, సరిత, సుష్మిత, సతీష్, గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మయ్య, మహిళా సంఘాల సభ్యులు రాధిక, లలిత, రుక్మిణి తదితరులు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని రైతులు కోరారు. సేంద్రియ వ్యవసాయం పై కూడా ఆసక్తిగా ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# గోదాం వద్ద మక్క కష్టాలు... రైతులకు నరకయాతన





- దిగుమతి ఆలస్యం
- వారం రోజులుగా వాహనాల క్యూలు
- హమాలీల కొరతపై ఆగ్రహం

**నల్లబెల్లి, ఏప్రిల్ 27 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మొక్కజొన్న రైతుల కష్టాలు రోజురోజుకు మరింత తీవ్రమవుతున్నాయి. పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు,తీసుకువచ్చినప్పటికీ, గోదాముల్లో దిగుమతి ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో సేకరించిన మక్కజొన్న బస్తాలు గుండ్లపహాడ్ గోదాముకు తరలించినప్పటికీ, అక్కడ దిగుమతి ప్రక్రియ మందగించడం వల్ల వారం రోజులుగా వాహనాలు నిలిచిపోయాయి.గోదాం వద్ద ప్రస్తుతం సుమారు 200 వాహనాలు బారులు తీరి ఉండగా, రైతులు, డ్రైవర్లు అక్కడే పడిగాపులు కాస్తున్నారు. తగిన సదుపాయాలు లేకపోవడంతో తిండితిప్పలు, విశ్రాంతి సమస్యలతో తీవ్ర,ఇబ్బందులు పడుతున్నారు. ఇంతటి పరిస్థితి ఉన్నప్పటికీ, గోదాంలో కేవలం ముగ్గురు హమాలీలతోనే పనులు నిర్వహించడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.
ఈ అంశంపై భారత్ రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల సమన్వయ లోపమే రైతుల ఈ దుస్థితికి కారణమని విమర్శించారు. రైతులు సమస్యలను తెలియజేస్తున్నప్పటికీ స్పందించకుండా, పోలీసులను ఉపయోగించి ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు.రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, మక్కను అమ్ముకునేందుకు ఇప్పటికే 20 రోజులుగా ఎదురుచూస్తున్నామని తెలిపారు. గోదాం వద్దకు చేరుకున్న తర్వాత కూడా వారం రోజులుగా వాహనాలు ఖాళీ కాకపోవడంతో అదనపు భారం పడుతోందని వాపోయారు. రోజురోజుకు పెరుగుతున్న వాహనాల వెయిటింగ్ ఛార్జీలు భరించలేని స్థితికి చేరుకున్నాయని, ఈ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.డాక్టర్ సారంగపాణి హెచ్చరిస్తూ, "రైతులను రోజుల తరబడి రోడ్లపై నిలబెట్టడం అమానుషం. వెంటనే అధికారులు స్పందించి దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలి. లేకపోతే గుండ్లపహాడ్ గోదాం వద్ద రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడతాం" అని స్పష్టం చేశారు.ప్రధాన **సమస్యలు -- రైతుల ఆవేదన**

**గోదాం వద్ద వారం రోజులుగా నిలిచిపోయిన వాహనాలు**
కేవలం కొద్దిమంది హమాలీలతోనే దిగుమతి పనులు,తిండితిప్పలు, వసతి లేక రైతులు, డ్రైవర్లకు ఇబ్బందులు,పెరుగుతున్న వెయిటింగ్ ఛార్జీల భారం

**రైతుల డిమాండ్లు**
హమాలీల సంఖ్యను తక్షణమే పెంచాలి
దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలి
వెయిటింగ్ ఛార్జీలను ప్రభుత్వమే చెల్లించాలి
కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటం అవసరం

- లేబర్ కోడ్లు కార్మిక వ్యతిరేకం
- సిపిఐ--ఏఐటీయూసీ నేతలు



**నల్లబెల్లి, ఏప్రిల్ 29 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కార్మిక వర్గం తమ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిపిఐ, ఏఐ టి యూసి, నాయకులు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్లు కార్మిక వ్యతిరేకమని విమర్శించారు.మండల కేంద్రంలో సుమంగళి ఫంక్షన్ హాల్‌లో మేడే 141వ వార్షికోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మామిడి పెల్లి సంపత్, ప్రధాన కార్యదర్శి శనిగెరం చిరంజీవి, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంతర్జాతీయ కార్మిక ఉద్యమ చరిత్రను ప్రస్తావించారు. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలోని హే మార్కెట్ వద్ద పని గంటల తగ్గింపు, మెరుగైన వేతనాల కోసం కార్మికులు చేపట్టిన సమ్మెపై పోలీసులు కాల్పులు జరిపి పలువురిని హతమార్చిన ఘటనను గుర్తుచేశారు. ఆ పోరాట ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం, వారాంతపు సెలవులు, వేతన సవరణలు వంటి ప్రాథమిక కార్మిక హక్కులు సాధించబడ్డాయని తెలిపారు. ప్రస్తుతం నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ కోడ్లు కార్మికుల యూనియన్ ఏర్పాటు హక్కులను పరిమితం చేయడంతో పాటు, పని గంటలను పెంచే అవకాశాన్ని కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. సంస్థలలో లేఆఫ్‌లు, మూసివేతలపై యజమాన్యాలకు అధిక అధికారాలు ఇస్తున్నాయని విమర్శించారు, ప్రజా రంగ సంస్థలను దశలవారీగా ప్రైవేటీకరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, దీని వల్ల లక్షలాది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను రక్షించుకోవాలంటే సమిష్టి పోరాటమే మార్గమని స్పష్టం చేశారు.కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు అనుకూల విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కార్మిక ఉద్యమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి పెల్లి రవి, లోనె లింగయ్య, మోహన్ సింగ్, యశోద, సునిత, చింత కరుణ తదితరులు పాల్గొన్నారు.

# 957 దరఖాస్తులు...1284 సమస్యలు...!

- ప్రజా దర్బార్ దరఖాస్తులపై సమీక్ష..



**పాలేరు ఏప్రిల్ 29( నినాదం)**
నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం లో జరిగిన ప్రజా దర్బార్ లో వచ్చిన దరఖాస్తుల పై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. రాయగూడెం ప్రజా దర్బార్ లో పది పంచాయతీల కు సంబంధించి మొత్తం 1284 సమస్యల పై 957 దరఖాస్తులను అందించారు. ఈ ధరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు అందించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవో యం.యర్రయ్య ఆదేశించారు. స్థానికంగా పరిష్కారం చూపని దరఖాస్తులను ఆయా జిల్లా శాఖ అధికారులకు అందించాలని సూచించారు. దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో సమగ్ర నివేదికల ను అందించాలని సూచించారు. రెవిన్యూ శాఖ కు 'సంబంధించిన 214. వ్యవసాయం 29. పీఆర్ ఏఈ 6. విద్యుత్ శాఖ 88,నీటిపారుదల 1, రహదారుల 1, ఐకేపీ 26, ఉపాధి హామీ పథకం 51, మండల పరిషత్ 245, గృహ నిర్మాణ శాఖ 459 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ యర్రయ్య తెలిపారు. వీటి పై ఆయా శాఖ అధికారులు నివేదికలను తయారు చేయాలని సూచించారు. శాఖల వారీగా సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి.శివ, యంఈవో చలపతిరావు, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి పల్నాడు జిల్లాలో ఘనంగా సన్మానం..



**పాలేరు ఏప్రిల్ 29( నినాదం)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలో గల చల్లగరిగ గ్రామంలో శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. చల్లగరిగ గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక క్రైస్తవ కార్యక్రమానికి అపర మేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దివ్యమూర్తి మా ప్రాంతానికి రావడం గొప్ప విషయమని సంఘ విశ్వాసులు తెలియజేశారు.గుగ్గిళ్ళ దివ్యమూర్తి యొక్క ప్రతిభను గుర్తించి ఈ సన్మానం చేసినట్లు క్రీస్తు లూథరన్ దేవాలయం చర్చి పాస్టర్ మరియు సంఘ సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని, ఇప్పటివరకు తనకు 141 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి అశోక్, వేమవరపు కోటయ్య, కిన్నెర గిరి ప్రసాద్, బాల యేసు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని మత విశ్వాసాలను ఏకం చేయాలి

### విశ్వవిందు పరిషత్ సందేశాలు




**పాలేరు ఏప్రిల్ 29( నినాదం):** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లిలో బుధవారం జరిగిన ప్రాముఖ్య విశ్వహిందూ పరిషత్ ను కేశవ రాశీ కాశీరాం గురించి సంబోధించిన అఖిలభారత బ్రాహ్మణ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇంగువ రామకృష్ణ విశ్వ హిందూ పరిషత్‌ను కేశవరాం కాశీరాం శాస్త్రి 1964 లో స్థాపించారు. హిందూ ఆధ్యాత్మిక నేత స్వామి చిన్మయానంద, పూర్వ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడు ఎస్.ఎస్.ఆప్టే, నందారి సిక్కుల యొక్క ఉన్నత ఆధ్యాత్మిక అధిపతి సద్గురు జగ్జీత్ సింగ్, సిక్కు నాయకుడు మాస్టర్ తారా సింగ్ సహ వ్యవస్థాపకులు. దీనికి చిన్మయనంద వ్యవస్థాపక అధ్యక్షుడిగా, ఆప్టే వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. విశ్వ హిందూ పరిషత్ అనే ఈ పేరును సంస్థ సమావేశంలో ప్రతిపాదించి నిర్ణయించారు, 1966 లో కుంభ మేళా ప్రారంభ సమయంలో ప్రయాగ (అలహాబాద్) వద్ద హిందువుల ప్రపంచ సదస్సు నిర్వహించారు. వి.హెచ్.పి మొదటి చర్చనీయాంశ సమావేశం పవాయ్,సాందీపుని సంధ్యాలయ, బొంబాయిలో 1964 ఆగస్టు 29 న జరిగింది. కృష్ణాష్టమి పండుగ నాడు ఏర్పాటుచేసుకున్న ఈ సమావేశానికి ఆర్.ఎస్.ఎస్ అధినేత ఎం.యస్.గోల్వాల్కర్ ఆతిథ్యం వహించారు. హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతస్తుల నుండి అనేకమంది ప్రతినిధులు, అలాగే దలైలామా ఈ సమావేశానికి హాజరయ్యారు. భారత మూలాలకు చెందిన అన్ని మత విశ్వాసాలను ఏకం చేయాలి" అని హిందూ" ("హిందూస్తాన్ ప్రజలు) అనే పదం చెబుతుందని కావున అన్ని మతాలకు చెందిన అనుయాయులకు ఇది వర్తించబడుతుందని గోల్వాల్కర్ వివరించారు. ఈ ప్రపంచం క్రైస్తవ, ఇస్లాం,కమ్యూనిస్ట్ గా విభజించబడింది. ఎంతో ఉన్నతంగా ఉన్న హిందూ సమాజాన్ని ఆహారంగా భుజించేందుకు అవి అన్ని చూస్తున్నాయి. ఈ మూడింటి యొక్క కీడుల నుంచి హిందూ ప్రపంచాన్ని రక్షించడానికి ఈ కాలంలో సంఘర్షణ అవసరం అని భావించాలి , నిర్వహించాలి.

**భావజాలం...**
విహెచ్‌పి ఒక తీవ్రమైన మితవాద సంస్థ, దీని భావజాలం హిందూ మతం కేంద్రీకృతమై ప్రపంచవ్యాప్తంగా హిందువుల సంక్షేమం, శ్రేయస్సుపై దృష్టి పెడుతుంది. వారు తరచూ మతపరమైన ఆసక్తికి కారణమవుతారు, మత మార్పిడులను అరికట్టడానికి ప్రయత్నిస్తారు. బౌద్ధులు,జైనులు, సిక్కులతో పాటు స్థానిక గిరిజన మతాలను గొప్ప హిందూ సోదరభావంలో భాగంగా భావించే వీహెచ్‌పీ, దీనిని భారతీయ ఋషుల శక్తి" స్థాపించినట్లు అధికారికంగా పేర్కొంది. 1964 ఆగస్టు 29 న ముంబైలోని సందైపని సాధనాలయలోని పవైలో జరిగిన సమావేశంలో విహెచ్‌పిని మొట్టమొదటిసారిగా ఎంపిక చేశారు. ఈ సమావేశాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ ఎం.ఎస్. శ్రీ కృష్ణాజన్మాష్టమి పండుగకు అనుగుణంగా తేదీని ఎంచుకున్నారు. ఈ సమావేశంలో హిందూ, సిక్కు, బౌద్ధ, జైన విశ్వాసాలకు చెందిన పలువురు ప్రతినిధులు, దలైలామా పాల్గొన్నారు. భారతీయ మూలాల యొక్క అన్ని విశ్వాసాలు ఏకం కావాలి" అని గోల్వాల్కర్ వివరించాడు, హిందూ" ("హిందుస్తాన్" ప్రజలు) అనే పదం పై మతాలన్నింటికీ అనుచరులకు వర్తింపజేసింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మాన్య శ్రీ వై రాఘవులు జి ప్రాముఖ్య రచయిత్రి ఉపాధ్యాయురాలు మైటీ వేషన్ స్పీకర్ సంకేపల్లి కీర్తన రెడ్డి జీ గ్రామపంచాయతీ సర్పంచ్ శీల వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్ నేలకొండపల్లి ఖాండకార్య రామారావు ప్రధాన కార్యదర్శి జిల్లా శ్రీనివాసులు, మండల వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు హాజరయ్యారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
30 ఏప్రిల్ 2026


## సీనియర్ అసిస్టెంట్ యాదగిరి సేవలు మరువలేం

### తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ



**జవహర్‌నగర్, ఏప్రిల్ 29 (నినాదం):** జిల్లా కలెక్టరేట్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఆముదాల యాదగిరి సేవలు మరువలేమని దివ్యాంగులకు ఆయన చేసిన సేవలు అమోఘమని తెలంగాణ వికలాంగుల హక్కుల జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్లోని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆముదాల యాదగిరి బుధవారం పదవి విరమణ చేయుచున్న సందర్భంగా తెలంగాణ వికలాంగుల హక్కుల జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో యాదగిరి కి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ పేదల మనిషి దివ్యాంగులకు ప్రతి నిమిషం అన్ని విషయాలలో సహాయం చేసే గుణం ఉన్నటువంటి యాదగిరి సార్ డిపార్ట్మెంట్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ ముందుకు వచ్చి దివ్యాంగులకు సహాయం చేయడం ఆయన నైజం అన్నారు. అలాంటి వ్యక్తి ఈరోజు పదవి విరమణ చేయడం బాధాకరంగా ఉన్నా ఉద్యోగి తన బాధ్యతలు పరంగా పదవి విరమణ అనేది సహజమేనన్నారు. ఆముదాల యాదగిరి దివ్యాంగులకు జిల్లా కలెక్టరేట్లో చేసిన సహాయ సహకారాలు మరువలేమన్నారు. ఆయన పదవి విరమణ తర్వాత కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణ దివ్యాంగుల తరఫున కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఆముదాల యాదగిరికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శారద, వికలాంగుల హక్కుల సాధన సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన మందులను రోగులకు అందుబాటులో ఉంచండి

### కృష్ణానగర్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 29 (నినాదం):** అల్వాల్ మండలం పరిధిలోని కృష్ణానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి హెచ్ సి) జిల్లా కలెక్టర్ మను చౌదరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. దీనిపై సిబ్బంది స్పందిస్తూ.. గర్భిణీలు క్రమం తప్పకుండా చెకప్ కోసం ఇక్కడికి వస్తున్నారని, అయితే ప్రసవాల (డెలివరీస్) కోసం వారిని అల్వాల్ పీహెచ్‌సీకి పంపిస్తున్నామని తెలిపారు. రక్త నమూనాల సేకరణ ఇక్కడే జరుగుతున్నప్పటికీ, పరీక్షల కోసం వాటిని అల్వాల్ పీహెచ్‌సీకి పంపాల్సి వస్తోందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆసుపత్రి కొనసాగుతున్న భవనం సరిపోవడం లేదని, కార్యకలాపాలకు ఇబ్బందిగా ఉందని సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రిని విశాలమైన చోటుకి తరలించాలని వారు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ మందుల స్టోర్ రూమ్‌ను స్వయంగా తనిఖీ చేశారు. మందుల నిల్వలు, వాటి గడువు ముగిసే తేదీలను (ఎక్స్పైరీ డేట్) క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యమైన మందులు మాత్రమే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రి భవన సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, తగిన స్థలాన్ని అన్వేషించాలని అల్వాల్ తహసీల్దార్‌ను ఆదేశించారు. అలాగే, భవన మార్పునకు సంబంధించి అధికారికంగా ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాన్ని (రిక్వెస్ట్ లెటర్) అందజేయాలని ఆసుపత్రి అధికారులను సూచించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎటువంటి జాప్యం జరగకూడదని, స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆల్వాల్ తహసీల్దార్ రాములు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా సాక్షిగా కార్మిక ఐక్యతను చాటుదాం

### మేడేను జయప్రదం చేయండి

### సీపీఎం మండల కార్యదర్శి తాడూరు రవీందర్ పిలుపు



**కొమురవెల్లి, ఏప్రిల్ 29 (నినాదం):** ప్రపంచ కార్మిక దినోత్సవమైన 'మే డే'ను కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించి, జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తాడూరు రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని తపస్పల్లి గ్రామంలో హమాలీ కార్మికులతో కలిసి ఆయన మే డే సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. 1886లో చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం, కనీస వేతనాల కోసం కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న హక్కుల రోజే మే డే అని గుర్తుచేశారు. ఆ అమరుల పోరాట స్ఫూర్తితో మే 1వ తేదీన గ్రామ గ్రామాన, పని ప్రదేశాల వద్ద ఎర్రజెండాలను ఎగురవేసి కార్మిక ఐక్యతను చాటాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి, వాటిని నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని మార్చి 12 నుండి 16 గంటల పనిని రుద్దాలని చూస్తోందని, సమ్మె చేసే హక్కును కూడా కాలరాస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ, ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల మధ్య మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ఐక్యతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.?రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం, కార్మిక చట్టాల రక్షణ కోసం మే డే స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాకనాటి బాలు, హమాలీ కార్మికులు మల్కని కనకయ్య, కంకణాల నర్సింలు, పుట్ట యాదయ్య, చిన్నోల కనకయ్య, రాజేశం, ఈగ గోపాల్, ఈగ స్వామి, చిన్నోల కిష్టయ్య, కంకణాల కనకయ్య, పుట్ట పరశురాములు, ఒర్రోల నర్సింలు, రుద్రారపు కనకయ్య, రుద్రారపు నర్సింలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట్ వీరాంజనేయ భూములను కాపాడండి

### దుండిగల్ తహశీల్దార్‌కు పిర్యాదు చేసిన గ్రామస్థులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటకు చెందిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయానికి దేవుడి పేరున కోట్ల విలువైన భూములు మాన్యాలుగా కేటాయించారు. 1954-55 ఖాస్రా పహాణీ నుంచి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం పేరున దేవాలయ భూములు రెవెన్యూ రికార్డుల్లో పొందుపరచబడ్డాయి. ప్రస్తుతము దేవాలయ భూములకు భారీగా విలువ పెరగడంతో వందల కోట్లకు చేరాయి. వందల కోట్ల విలువైన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం పేరున ఉన్న భూములను కాజేయడానికి కొందరు భూమయ్యగాళ్లు ప్రస్తుతం మంత్రివర్గంలో కొనసాగుతున్న కొందరు మంత్రుల పేర్లు చెప్పి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని స్థానిక ప్రజలు దుండిగల్ రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం పేరున ఉన్న భూములను కాజేసేందుకు కుట్రలు పండుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం దుండిగల్ రెవెన్యూ కార్యాలయం ముందు స్థానిక ప్రజలు ప్లే కార్డ్స్ చేత పట్టుకొని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. 75 ఎండ్లుగా దేవాలయం పేరున ఉన్న వ్యవసాయ భూములను రైతులు కౌలుకు తీసుకొని పంటలు పండించి స్వామివారికి నిత్య నైవేద్యాలు పెంచుటకు కావలసిన ధాన్యాన్ని అందిస్తున్నారు. అటువంటి భూములకు రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధి చెంది ఆలయ భూములు 100 కోట్లకు పైగా విలువ రావడంతో కొందరు మాయగాళ్లు పొజిషన్లో లేకున్నా, 75 ఏండ్లుగా రికార్డుల్లో దేవుడి పేరు, పూజారుల పేర్లు నమోదు అయి ఉన్నాయి. తాజాగా భూ భారతీలో కూడా అవే రికార్డులు కొనసాగుతున్నాయి. కొంత మంది 1951లో తాము సెల్ డీడ్ ద్వారా కొనుగోలు చేశామని చెప్పుకుంటూ సర్వే నెంబర్. 112 లోని 02.03 గుంటలను కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. 2017లో ఎక్స్ పార్టీ అర్డర్స్ తెచ్చుకుని పెట్టుకున్నారు. రికార్డులు మార్పులు చేసేందుకు అధికారులు భయపడ్డారు. ఆ కోర్టు తీర్పు గురించి ఇప్పటి వరకు గ్రామస్థులకు తెలియకుండా రహస్యంగా ఉంచడంలో ఆంతర్ ఏమేమిటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొంత మంది మంత్రుల పేర్లు చెప్పుకుని ఈ 100 కోట్ల భూమిని కొట్టేసుందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితిలో ఈ భూమి రికార్డులు మార్చవద్దని రెవెన్యూ అధికారులకు అందించిన పిర్యాదులో పెర్కొన్నారు. మల్లంపేట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ భూములను ఎట్టి పరిస్థితులలో కబ్జాదారుల పాలు కాకుండా కాపాడాలని తహశీల్దార్ ఆఫీస్ ముందు గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. వీరాంజనేయ స్వామీ భూమిలో ప్లేక్సీలు చించివేసిన వారి పై చర్యలు తీసుకోవాలని దుండిగల్ పోలీస్ స్టేషణ్ లో పిర్యాదు చేశారు. కబ్జాదారులు, తెరవెనక కుట్రదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సందర్భంగా స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యాక్రమంలో వీరాంజనేయ దేవాలయం అధ్యక్షులు ఎంబరీ అంజనేయులు, మాజీ కౌన్సలర్ శామీర్ పేట్ హన్మంతరావు, ప్రకాశ్ రావు, సిహెచ్, దేవేందర్ రెడ్డి, నర్సింగరావు, అనిల్ రెడ్డి, సతీష్ బాబు, బి. రాము గుప్తా, జె. శంకర్, కె. గణేష్, మాదాస్ నవీన్ కుమార్, అధిత్య, బాల చారీ, అమన్ రాజు, బ్రహ్మ చారీ, ఊట్ల నారాయణ, ఎస్ శివకుమార్ లతో గ్రామస్థులు పాల్గోన్నారు.

## ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాం

- ఎన్‌హెచ్‌ఆర్‌సి నేతలు




**సిద్ధిపేట, ఏప్రిల్ 29:(నినాదం):** హక్కుల పరిరక్షణలో ముందుండి పనిచేస్తామని ఎన్‌హెచ్‌ఆర్‌సి నేతలు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో జాతీయ మానవ హక్కుల కమిటీ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించి, కొత్తగా నియమితులైన సభ్యులను పరిచయం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య సూచన మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నెమలి సుభాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కార్తీక్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుడిసె ప్రభు రాజ్ మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన సభ్యుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు న్యాయం అందించడమే తమ ముఖ్య లక్ష్యమని, ప్రతి సామాన్య పౌరుడి హక్కులను కాపాడేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి సభ్యులు జాయింట్ సెక్రటరీ చంద్రం, దానబోయిన శంకర్, సోషల్ ఆర్గనైజర్ శంకర్ పోతురాజు, అధికార సలహాదారు నాగపూజ, సలహాదారులు సంపత్ ఎర్రవెల్లి (అడ్వకేట్), బోయ రాములు పాల్గొన్నారు. అలాగే సిద్ధిపేట టౌన్ కమిటీ సభ్యులుగా అధ్యక్షురాలు శ్రీమల సునీత, ఉపాధ్యక్షులు రామ్ గోపాల్ చారి, జాయింట్ సెక్రటరీలు వెంకట్ లక్ష్మి, సుజాత, సోషల్ ఆర్గనైజర్ శివరాజ్, సలహాదారు బాలనర్సు హాజరయ్యారు. చిన్నకోడూరు మండల కమిటీ సభ్యులుగా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి భానుచందర్, జాయింట్ సెక్రటరీ మహంకాళి ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఫ్లెమింగ్ లేబరేటరీస్ లిమిటెడ్ కంపెనీలో ఐఎన్‌టియుసి జెండావిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్

- కార్మికుల శ్రమకు తగిన వేతనం చెల్లించేలా కృషి చేస్తా



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం):** గుమ్మడిదల మండలంలోని ఫ్లెమింగ్ లేబరేటరీస్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన ఐఎన్టీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే వారి శ్రమకు తగిన వేతనం అందించే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. నూతన వేతన సవరణ కొరకు కంపెనీ యజమాన్యంతో మాట్లాడతానని, కంపెనీ కార్మికులకు రావలసిన బోనస్, ఇతర బకాయిలను కంపెనీ యజమాన్యంతో మాట్లాడి ఇప్పిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తాను అండగా ఉంటానని కార్మికులకు భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కంపెనీ యజమాన్యం తో మాట్లాడి కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కార్మికులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కంపెనీ యాజమాన్యానికి ఉన్న శ్రీశైలం గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ లేబరేటరీస్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ ఎస్ వి సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోశాధికారి లక్ష్మణ్, మైసయ్య, వెంకన్న, రాము, నరసయ్య సంఘం సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష, బిక్షకు నెలవు సిద్దిపేట





- హనుమాన్ మాలధారణ స్వాముల సిద్ది సంకల్పం సఫలం కావాలి
- దేవాలయంలో స్వాముల 21రోజుల బిక్షకు శాశ్వత విరాళంగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు
- గణేష్ నగర్ హనుమాన్ దేవాలయంలో స్వాములతో కలిసి బిక్షలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ఏప్రిల్ 29(నినాదం) :** గణేష్ నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ స్వాముల తో కలసి బిక్షా కార్యక్రమం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష.. బిక్ష కు నెలవు మన సిద్దిపేట అని సిద్దిపేట లోనే తొలి హనుమాన్ దీక్ష ప్రారంభం అయిందని చెప్పారు.. ఆ స్ఫూర్తి తో బిక్షా కార్యక్రమం కూడా ఇక్కడే ప్రారంభం కావడం గొప్ప విషయం..అది హనుమాన్ సంకల్పమన్నారు.. హనుమాన్ మాలధారణ స్వాముల సిద్ది సంకల్పం సఫలం కావాలని ప్రార్థించారు. హనుమాన్ స్మరణ నిత్యం వెల్లి విరియాలన్నారు. దేవాలయం లో స్వాములకు 21రోజుల పాటు బిక్ష కు శాశ్వత విరాళం గా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల అందజేస్తున్నట్లు చెప్పారు, ఈ సందర్బంగా ఆలయ నిర్వాహకులకు లక్ష రూపాయలు అందజేశారు.

## అలియాబాద్ ప్లే గ్రౌండ్‌లో అక్రమ పార్కింగ్ దందా ఆపాలి

- నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి పులిపాటి



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నినాదం):** అలియాబాద్ ప్లే గ్రౌండ్ లో అక్రమ పార్కింగ్ దందా ఆపాలని బహదూర్పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో సమాచారం తెలియడంతో ఆయన స్థానిక నాయకులు, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తిరుపతి చంద్రశేఖర్, స్థానిక యువకులతో కలిసి గ్రౌండ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు వారి కార్లు, బస్సులు పార్క్ చేసుకోవడానికి డబ్బులు తీసుకొని అనుమతిస్తున్నారన్నారు. పిల్లలు ఆటలాడే గ్రౌండ్ లో అక్రమ పార్కింగ్ చేయడం సరికాదని, తక్షణమే ఈ తందాని ఆపాలన్నారు. అలాగే ఈ మైదానాన్ని ఈ వేసవి కాలంలో పిల్లలకు అనుకూలంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని తక్షణమే రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కి, స్పోర్ట్స్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అందులోని చెత్త చెదారాన్ని తొలిగించి ఈ వేసవి కాలంలో పిల్లలకు క్రీడా మైదానాన్ని అనుకూలంగా చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పదవ తరగతిలో విద్యార్థులు ప్రతిభ, కనబరిచిన రోహిత్, సాయి రూప

### మండలంలో మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థులు





**వెల్దుర్తి, ఏప్రిల్ 29 ( నినాదం):** మాసాయిపేట మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్ర రోహిత్ తండ్రి ఎర్ర ఈశ్వర్, బాలుర నుండి పదవ తరగతిలో పరీక్షలు రాసి, ప్రథమ శ్రేణిలో 531/600 మార్కులు సంపాదించాడు తల్లిదండ్రులకు పేరు తెచ్చాడు అని రోహిత్ తండ్రి ఎర్ర ఈశ్వర్ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మరొక విద్యార్థి, మాసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చి. సాయిరూప పదవతరగతి పరీక్షలో..మండలంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించింది...549/600 మార్కులతో మండలం మొదటి స్థానంలో నిలిచింది అని తండ్రి కాళోజీ ఉపాధ్యాయులకు , ఉపాధ్యాయురాలకు, కృతజ్ఞతలు తెలియజేసి ఆనందం వ్యక్తపరిచారు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు.

## పదిలో మెరిసిన జవహర్‌నగర్ పేదింటి ఆణిముత్యాలు










**జవహర్ నగర్, ఏప్రిల్ 29 (నినాదం):** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పేదింటి ఆణిముత్యాలు మెరిసారు. ఈ మేరకు బుధవారం వెలువడిన ఫలితాల్లో జవహర్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత విజయం సాధించారు. బాలాజీ నగర్ ఉన్నత పాఠశాలలో 159 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 124 మంది ఉత్తీర్ణత సాధించగా 78% నమోదవ్వగా సంకీర్త (548) మనీ సాత్విక( 539) సంఘం సాయిచరణ్ (539) ఆరాధన (537) లాస్య (534) సంజయ్ (534) మార్కులతో రాణించారు. జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 134 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 115 మంది ఉత్తీర్ణత సాధించారు. 86% నమోద మహేష్ (542) భాను ప్రసాద్( 529) మార్కులతో రాణించారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినందుకు బాలాజీ నగర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నరసింహ, జవహర్ నగర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆజా మోహినిద్దీన్ అభినందనలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 29 (నినాదం):** మౌలాలి డివిజన్ లోని పలు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మౌలాలి డివిజన్ (186) కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఈస్ట్ ప్రగతి నగర్, గాంధీనగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా డ్రైనేజ్, నీటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, మౌలాలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, జనరల్ సెక్రెటరీ వకీలు సలీం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హమీద్, దైవ సహాయం యూసుఫ్, ఫరూక్, రవి మంద భాస్కర్ మాదిగ, చందు, షకీల్, రహీం, ప్రేమ్, భీమ్ రాజ్ కుమార్ కృష్ణ సయ్యద్, సాయి, కాలనీవాసులు పాల్గొన్నారు